


ఉత్తరాంధ్ర

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

సోమవారం 03-02-2025 పేజీలు 8

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం


## అంగరంగ వైభవంగా రథసప్తమి వేడుకలు ప్రారంభం

- హెలికాప్టర్ రైడ్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు
- అట్టహాసంగా సాగుతున్న సాంప్రదాయ క్రీడా పోటీలు
- ప్రజలు వేడుకల్లో పాల్గొనాలని ఎమ్మెల్యే శంకర్ పిలుపు



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:**
రాష్ట్ర పండుగ అరసవల్లి శ్రీ సూర్యనారాయణస్వామి రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమమ్యాయి. రథసప్తమి వేడుకల సందర్భంగా ఈ నెల 4 వరకు శ్రీకాకుళం నగరంలోని 'డచ్' భవనం ప్రాంగణంలో హెలికాప్టర్ ద్వారా విహరించే అవకాశాన్ని ప్రభుత్వ యంత్రాంగం కల్పిస్తూ కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్‌లు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ట్రిప్పుకు విహరించే కాలం 5 నిమిషాలుగా నిర్ణయించామని, ఒక్కొక్కరికి టికెట్ ధర రూ.1800 రెండేళ్లు లోపు పిల్లలకు ప్రవేశం లేదని చెప్పారు. ఆన్ లైన్ ద్వారా టికెట్స్ పొందడం తెలియని ప్రజల కోసం శ్రీకాకుళం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ని ఏర్పాటు చేశామని వివరించారు. హెలికాప్టర్ రైడ్ బుకింగ్ ఆదివారం ప్రారంభమైందని, సోమవారం, మంగళవారం కూడా ఉదయం 9.00గం. నుంచి సాయంత్రం 5.30 గం.ల మధ్య ఉంటుందన్నారు. హెలి కాప్టర్ ద్వారా విహరించే అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని యంత్రాంగం ఒక ప్రకటనలో కోరారు. టికెట్ల బుకింగ్ కోసం heliride.arasavallisungod.org వెబ్సైట్‌ను సందర్శిం చాలని సూచించారు. అలాగే నగరంలోని ఏడురోడ్ల కూడలిలో సాంప్రదాయ క్రీడలైన కర్రసాము, సంగిడి పోటీలు, వెయిట్ లిఫ్టింగ్, వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని చెబుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తూ స్పోర్ట్స్ కోటాను మూడు శాతానికి పెంచిందన్నారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన అరకు చలి ఉత్సవాలు



**అరకులోయ, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్**
కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన అరకు చలి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. వరుసగా మూడు రోజులపాటు కన్నుల పండువగా ఉత్సవాలు జరిగాయి. గత నెల 31వ తేదీ శుక్రవారం నుంచి ఈనెల రెండవ తేదీ ఆదివారం వరకు చలి పేరుతో ఉత్సవాలు నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ్, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్, పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పగడ్బందీ ఏర్పాట్లు చేసి చలి ఉత్సవాలు నిర్వహించి సక్సెస్ అయ్యారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను సమ న్వయం చేసి అందరి సహ కారంతో ఆనందోత్సవాల మధ్య ఉత్సవాలను విజయవం తం చేసి ప్రజల నుంచి ఆదరాభి మానాలు అందుకు న్నారు. కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ఏ కార్యక్రమం తప్పి పోకుండా ఐఏఎస్ ఉన్నతాధి, కారులు దగ్గరుండి కార్యకలాపాలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవడం విశేషం. ఐదు సంవత్సరాల తర్వాత నిర్వహిం చిన ఉత్సవాలను విజయ వంతం చేయడానికి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పిఓ, సబ్ కలెక్టర్ విశేషంగా శ్రమించారు. ఎని మిది రాష్ట్రాల నుంచి ఇక్కడికి విచ్చేసిన ఆదివాసి కళాకారులు



ప్రదర్శించిన సాంస్కృతిక కార్య క్రమాలు ప్రజల హృదయాలను తాకుతూ పర వశింప చేశాయి. ఉత్సవ్ వేదిక వద్ద కళాకారులు చేపట్టిన వి నో ద వ రి త వ్మై న కార్య క్రమాలు వీక్ష కులను ఆనందింపజేసాయి. మూడు రోజుల సాంస్కృతిక



కార్యక్రమా లు ప్రతి హృదయం ఆనందంతో పులక రించింది. వీకెండ్ సెలవు రోజులు కావడంతో అరకు లోయకు భారీగా చేరుకున్న సందర్శకులు ఎంజాయ్ చేశా రు. కలర్‌ఫుల్‌గా సాగిన ఉత్సవాలు పర్యాటకుల్లో జోష్ పెంచిందని చెప్పకు తప్పదు. చలి ఉత్సవాల ముగింపు రోజు ట్రెక్కింగ్, రంగోలి, షాడో డాన్స్, ఇతర వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. స్వచ్ఛమైన చల్లని వాతావరణము మధ్య చలి ఉత్సవాలు జరగడంతో ఆ వేడుకలను వీక్షించేందుకు సందర్శకులు క్యూ కట్టారు. హెలికాప్టర్ రైడ్, హాట్ ఎయిర్ బెలూన్, ఫ్లవర్స్ ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు, సైక్లింగ్ వంటివి ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## మత్స్యకారుల వలలకు చిక్కిన అరుదైన చేపలు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్**
విశాఖ సముద్రతీరంలో అరుదైన చేపలు ఆదివారం మత్స్యకారుల వలలకు చిక్కుకున్నాయి. సాగర్ నగర్ సముద్ర తీరంలో ఆదివారం మత్స్యకారులు వేటకు వెళ్ళినప్పుడు ఈ అరుదైన చేపలు వారి వల్లలకు చిక్కాయి. వీటిలో టేకు చాపలు, జెల్లీ ఫిష్, రెడ్లైన్ ఫిష్, తిమురు వంటి చేపలు ఉన్నాయి. ఈ రకాలకు చెందిన చేపలు ఆహారం కోసం అప్పుడప్పుడు తీరానికి వస్తుంటాయి. ఆదివారం అలా వచ్చి ఇలా మత్స్యకార వలలకు చిక్కాయి. కాగా వీటిలో రెడ్లైన్ ఫిష్ చాలా ప్రమాదమైంది. దీని వెన్నెముకపై ఉన్న ముళ్ళు గుచ్చుకున్న వారికి తీవ్రమైన నొప్పి కలిగిస్తుంది. ఒక్కొక్క సమయంలో దీనికి సంబంధించి వైద్యం కూడా చేయాల్సి వస్తుంది.

## నేటి నుంచి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు

**మార్చి 8 తర్వాతే మళ్లీ ఫిర్యాదులు చేయొచ్చు**

**- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపధ్యంలో మార్పు**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్**
శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయుల నియోజకవర్గం ఎన్నిక నిర్వహణ కోసం భారత ఎన్నికల కమిషన్ జనవరి 29వ తేదీన షెడ్యూల్ ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఆ రోజు నుంచి మార్చి 8 వరకు అమలులో ఉన్నందున ప్రతి సోమవారం నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను రద్దు చేశారు. అన్ని జిల్లా కార్యలయాల్లోనూ, పోలీసు అధికారుల కార్యాలయాల్లోనూ, జీవీఎంసీ, అన్ని జోనల్ కార్యాలయాల్లోనూ, వీఎంఆర్‌డీఏ, మున్సిపల్ ఆఫీసుల్లోనూ ఈ కార్యక్రమం రద్దు చేశారు. ఈ మేరకు సంబంధిత అధికారులు ప్రకటించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు అయ్యేంత వరకూ ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక తాత్కాలికంగా నిర్వహించలేమని అధికారులు స్పష్టం చేశారు.

## ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ఎంపీ శ్రీభరత్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్**
ఢిల్లీ ఎన్నికలలో ఎన్డీఏ తరపున ప్రచారం చేయటానికి విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ వెళ్లారు. ఢిల్లీలో తెలుగువారి నివసించే ప్రాంతాలలో ఆయన ప్రచార నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో బిజెపికి అత్యధిక స్థానాలు వచ్చేలా తెలుగు ప్రజలు కృషి చేయాలని ఆయన సూచించారు. అలాగే ఆయన అప్పుడప్పుడు ఆటోలలో కూడా వెళ్లి పార్టీ తరఫున ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇలా ఉండగా ఢిల్లీలో ఎన్డీఏ కూటం నాయకులతో కూడా శ్రీభరత్ సమావేశమై పార్టీ విజయ వ్యూహాలపై చర్చించారు.

## వైసీపీ ఫీజు పోరు పోస్టర్ ఆవిష్కరణ



**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్**
మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్.జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఆదివారం విశాఖపట్నం మద్దిలపాలెంలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ నెల 5 న జరగనున్న వై.ఎస్.ఆర్.సి.పి ఫీజు పోరు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఫిబ్రవరి 5న విశాఖపట్నం కలెక్టరేట్ వద్ద జరిగే ఫీజు పోరు ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మిగతా 2లో

## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీరని అన్యాయం

**- సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను వంచించారు -మొదటి ఏడాది ఇవ్వాల్సిన పథకాలన్నీ ఎగ్గొట్టేసినట్టే -చంద్రబాబు మోసం చేస్తాడని జగన్ చెబుతూనే ఉన్నారు -కూటమి పాలన మోసాలన్నీ ప్రజలకు అర్థమయ్యాయి : మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ధ్వజం**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్**
కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని, ఒక్క గుర జాడ పేరు ప్రస్తావన తప్ప రాష్ట్రానికి ఒరిగింది శూన్యమని శాసన మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ధ్వజమెత్తారు. ఆదివారం బీచ్‌రోడ్డులోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తున్నారన్న ఆయన, అది బడ్జెట్ నిధుల కేటాయింపులో స్పష్టమైందని చెప్పారు. అదే జరిగితే ఉత్త రాంధ్ర, రాయలసీమకు తీవ్ర నష్టం జరుగుతుందని స్పష్టం చేశారు. అయినా సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ స్వాగతించడం దారుణమని చెప్పారు. ఎన్డీఏలో భాగస్వామిగా ఉంటూ, 16 మంది ఎంపీల మద్దతిచ్చి చంద్రబాబు సాధించిందేంటి? అన్న బొత్స, 12 మంది ఎంపీలతోనే బడ్జెట్‌లో బీహార్‌కి భారీగా లబ్ధి పొందారని గుర్తు చేశారు. చంద్రబాబు అసమర్థత మరోసారి బట్టబ యలైందన్న ఆయన, పోర్టుల నిర్మాణానికి కూడా ఒక్క రూపాయి తేలేకపోయారని తెలిపారు. ఇంకా మెడికల్ కాలేజీల సేఫ్ క్లోజ్‌తో ఎంతో నష్టపోతున్నామన్నారు.

**బడ్జెట్‌లో తీరని అన్యాయం**

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారు. కేటాయింపులు ఏ మాత్రం సరిగ్గా లేవు. 16 మంది ఎంపీల మద్దతిచ్చినా బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యం ఇవ్వకుండా పక్కన పెట్టడం చూస్తుంటే.. కూటమి మేనిఫెస్టో విడుదల సందర్భంగా బీజేపీ ఏపీ వ్యవహారాల ఇన్‌చార్జి మేనిఫెస్టోను ముట్టుకోకుండా పక్కకు జరిగిన సంఘటన గుర్తొస్తోంది. బడ్జెట్‌లో ఏపీకి అన్యాయం జరుగుతున్నా కూటమిలో ఉన్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ స్పందించకపోవడం, పైగా కేంద్ర బడ్జెట్‌ను స్వాగతించడం చూస్తుంటే అనేక అనుమానాలు కలుగుతున్నాయి.

**పోలవరం ఎత్తు తగ్గిస్తున్నారు**

పోలవరం పూర్తి కావడానికి నిధులు కేటాయించామని చెప్పినందుకు సంతోషపడాలో మిగతా 2లో

# జంఝావతి జంజాటకం వీడేనా..!

## అసంపూర్తిగా నిలిచిపోయిన జంజావతి ప్రాజెక్టు కూటమి ప్రభుత్వం అయినా జంజావతి రబ్బర్ డ్యామ్ ద్వారా రైతులకు సాగు నీరు అందించేనా..?



**పార్వతీపురం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్**
పార్వతీపురం మన్యం జిల్లాలో కొమరాడ, పార్వతీపురం, సీతానగరం, ముక్కువ, గరుగుబిల్లి మండలాల్లో సుమారు 24వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు మన్యం జిల్లా కొమరాడ మండలం రాజ్యలక్ష్మీపురం వద్ద నాగావళి నదికి ఉపనదిగా పేరొందిన జంఝావతిపై జలాశయాన్ని రూ.13.50 కోట్ల అంచనా వ్యయంతో 1976లో తలపెట్టారు. అప్పటి రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు ఇందుకు చొరవ చూపించారు. ఈ జలాశయం పూర్తికావాలంటే ఒడిశా రాష్ట్రంలో 1175 ఎకరాలు ముంపునకు గురౌతాయి. ఆ పరిధిలోవున్న 250 కుటుంబాల వారు నిర్వాసితులుగా మారుతారు. అప్పట్లో చాలా వరకు పరిహారం చెల్లించడంతో చాలా గ్రామాలు ఖాళీచేసి, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాయి. ఒకే ఒక్క గ్రామంలోని ప్రజానీకం ఖాళీ చేసేందుకు నిరాకరించాయి. ఈ నెపంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం రిజర్వాయర్ నిర్మాణానికి అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో, తాత్కాలికంగా కొమరాడ, పార్వతీపురం, సీతానగరం మండలాల్లో 12వేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 2006లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో రబ్బరు డ్యాం నిర్మించారు. ఇందులోనూ 6వేల ఎకరాలు నేరుగా రబ్బరుడ్యాం లోలెవెల్ కెనాల్ ద్వారాను, మరో 6వేల ఎకరాలు ఎత్తిపోతల పథకం ఎడమ కాలువ, హైలెవెల్ కెనాల్ ద్వారా మొత్తంగా 1250 ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంగా నిర్ణయించారు. ప్రతిసారి ఒకే చోట పనిచేస్తున్న దంగభద్ర వద్ద కాలువ వివాదాన్ని పరిష్క రించాలని చాలా కాలంగా జిల్లా వాసులు కోరుతున్నారు. ఎన్నో సార్లు వినతులు, ఉమ్మడి విజయనగరం జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జంఝావతి సాగునీటి ప్రాజెక్టుపై టిడిపి తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించగా, ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి అస్సలు పట్టించుకోలేదు. దీంతో, సుమారు నాలుగున్నర దశాబ్దాలుగా ఈ ప్రాంతవాసులకు సాగునీటి వెతలు తప్పడం లేదు. టిడిపి పాలనలో 2016లో ఓసారి ప్రభుత్వం తరపున అప్పటి కేంద్ర మంత్రి హోదాలో జిల్లాకు చెందిన పూసపాటి అశోక్ గజపతిరాజు ఒడిశా ప్రభుత్వంతో చర్చలు జరపగా, మూడున్నరేళ్ల క్రితం సిఎం జగన్మోహన్రెడ్డి కూడా అక్కడి సిఎంను కలిసి మమ అనిపించారు. ఈ ప్రాజెక్టుపై ఇటు పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావుగానీ, కూడా మిగతా 2లో



# జంఝావతి జంజాటకం వీడేనా..!

(మొదటి పేజీ తరువాయి)

నోరు మెదపలేదు. అటు ప్రతిపక్ష టిడిపి కూడా ప్రశ్నించలేదు. దీంతో, జంఝావతి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నచందంగా మిగిలిపోయింది. ఎన్నికల కార్యక్రమాలు అనంతరం తగినన్ని నిధు లు మంజూరు అటు కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణిగానీ గత పదేళ్లగా ఒక్కసారి చేయక పోవడం, మోటార్లు పనిచేయక పోవడం, విద్యుత్ బిల్లులు చెల్లించక పోవడం వంటి కారణాల వల్ల హైలెవెల్ కెనాల్ ద్వారా చుక్కనీరు అందే పరిస్థితి లేదు. లోలెవెల్ కెనాల్ పూర్తిగా నిర్మించకపోవడం, నిర్మించిన కాలువనూ ఆధునీకరించకపోవడం వల్ల కేవలం కొమరాడ మండలంలో 2,500 ఎకరాలకు మించి సాగునీరు అందడం లేదు. ఈ నేపథ్యంలో ఒడిశాలో నెలకొన్న చిన్నపాటి వివాదాన్ని పరిష్కరిస్తే మూడు మండలాలు సస్యశ్యామలమౌతాయని, ఇప్పటికైనా స్పందించి హామీగా మిగిలి పోయింది. సైతం రైతుసంఘం, రైతాంగం చేపట్టింది. 2016లో టిడిపికి చెందిన అప్పటి కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు, శ్రీకాకుళం ఎంపి కె.రామ్మోహన్ నాయుడు, అప్పటి పార్వతీపురం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ బొబ్బిలి చిరంజీవులు, ద్వారపురెడ్డి జగదీష్, ఇంజినీరింగ్ అధికారులతో కూడిన కేంద్ర బృందం ఒడిశా సిఎం నవీన్ పట్నాయిక్ను కలిసి ఏదో చేస్తున్నట్టు హడావుడి చేశారు. ఆ తరువాత పట్టించుకోలేదు. సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి కూడా మూడున్నరేళ్ల క్రితం భువనేశ్వర్ వెళ్లి చర్చలు జరిపినట్టు ఫోటోలు విడుదల చేసినప్పటికీ నేటికీ అతీగతీ లేదు. ఈ నేపథ్యంలో ఇరు రాష్ట్రాల మధ్యవున్న చిన్నపాటి సమస్యను పరిష్కరించేందుకు కేంద్రంలోని బిజెపిపట్టించుకోని వైసిపి, టిడిపి సాగునీటి కోసం నాలుగు దశాబ్దాలుగా ఎదురుచూపులే. గత ప్రభుత్వాల్లో పుష్పశ్రీవాణి, జోగారావు నోరుమెదపలేదనే ఆరోపణలున్నాయి. దీంతో ప్రభుత్వాలు కూడా ప్రభుత్వం చొరవ చూపలేనట్టు తెలుస్తోంది. ఫలితంగా పార్వతీపురం మన్యం జిల్లాకు సాగునీటి వెతలు తప్పడం లేదు.పాలకులు పట్టించుకోవడం లేదు జంఝావతి ప్రాజెక్టు కింద తమ భూములున్నాయన్న పేరు తప్ప ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అంచడం లేదు. ప్రభుత్వ లెక్కల్లో మాత్రం తమ భూములకు నీరు అందిస్తున్నట్లు తప్పుడు లెక్కలు చూపుతున్నారు. ప్రాజెక్టును పూర్తిచేసేందుకు ఎలాగూ ప్రయత్నించడం లేదు. కనీసం మోటార్లు, ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్లు. బాగుచేస్తే జలాశయానికి కూతవేటు దూరంలోవున్న మాకు సాగునీరు అందేది. పాలకులు పట్టించుకోక పోవడమే ఇందుకు కారణం రైతులుఆవేదనచెందుతున్నారు.భూములు కోల్పోయినా సాగునీరు ఇవ్వలేదు. జంఝావతి ప్రాజెక్టు, కాలువల నిర్మాణం కోసం భూములు వదులుకున్నాం. అప్పట్లో పరిహారం కూడా పెద్దగా ఇవ్వలేదు. భూములకు సాగునీరు అందుతుందనే ఆశతో భూములిచ్చేందుకు. వెనుకాడలేదు. ఎమ్మెల్యేల చేతగానితనం, ప్రభుత్వాలకు పట్టకపోవడం వంటి కారణాల వల్ల ప్రాజెక్టు పూర్తికాలేదు. 12వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నా రబ్బరు డ్యాం లక్ష్యం కూడా నెరవేరలేదు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం అయినా రైతులు కు సాగు నీరు అందించేందుకు పరిస్కారం చేపడుతుందేమో నని రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీరని అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)

పోలవరం ఎత్తు తగ్గించి బ్యారేజీగా మారుస్తున్నందుకు బాధపడాలో అర్థం కావడం లేదు. పోలవరం ఎత్తు 41.15 మీటర్ల ఎత్తుకు కుదిస్తున్నట్టు బడ్జెట్ కేటాయింపులతో స్పష్టమైంది. అయితే పోలవరం ఎత్తు తగ్గుతున్నందుకు టీడీపీలో ఏమాత్రం బాధ కనిపించడం లేదు. ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తే వెనుబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. పోలవరం ఎత్తు తగ్గింపు విషయంపై కూటమిలో ఉన్న టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు ప్రజలకు సమాధానం చెప్పాలి. దీనిపై త్వరలోనే మేధావులు, నీటి పారుదల ప్రాజెక్టు నిపుణులతో మాట్లాడతామన్నారు. రాష్ట్రానికి సుదీర్ఘమైన తీరప్రాంతం ఉన్న నేపథ్యంలో, సంపద సృష్టించేలా గత ప్రభుత్వంలో సీఎం వైయస్ జగన్, 4 పోర్టుల నిర్మాణం మొదలుపెట్టి, పనులు వేగంగా కొనసాగించారు. ఇప్పుడు ఆ ప్రాజెక్టులకు నిధులు తేవడంలో చంద్రబాబు దారుణంగా విఫలమయ్యారని ఆరోపించారు.

**ఇక్కడి విద్యా సంస్కరణలే అంతటా..**

దేశమంతా ప్రైమరీ, సెకండరీ పాఠశాలల్లో బ్రాడ్ బ్యాండ్ ఇంటర్నెట్ సౌకర్యంతోపాటు డిజిటల్ క్లాస్‌లు తీసుకురావాలని కేంద్రం సంకల్పించింది. జగన్‌గారు తన పాలనలో ఇదే ఆలోచన చేసి, చాలా వాటిని కార్యరూపంలోకి తీసుకొచ్చారు. మన పిల్లలు ప్రపంచ పోటీ తట్టుకునేలా వారిని తీర్చిదిద్దడం కోసం విద్యా రంగంలో ఆయన అనేక సంస్కరణలు అమలు చేశారు. 3వ తరగతి నుంచే టోఫెల్ శిక్షణ, ఇంగ్లిష్ మీడియమ్, క్లాస్‌రూమ్స్‌లో ఐఎఫ్‌పీ ప్యానల్స్, 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లు అందజేస్తే.. వాటిపై ఇదే కూటమి పెద్దలు విమర్శలు గుప్పించారు. ఎల్లో మీడియాలో ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడుతూ కథనాలు ప్రసారం చేశారు.

**సూపర్‌సిక్స్ పేరుతో వంచన**

ఎన్నికల ముందు సూపర్‌సిక్స్ పేరుతో హామీలు గుప్పించి, ప్రజలను నమ్మించిన సీఎం చంద్రబాబు, ఇప్పుడు వాటిని అమలు చేయకుండా అందరినీ వంచిస్తున్నారు. తనకు సంపద సృష్టించడం తెలుసని, అందుకే అన్ని పథకాలు కచ్చితంగా అమలు చేస్తామని ఆనాడ నమ్మబలికిన చంద్రబాబు, ఇప్పుడు చేతులెత్తేసి, సంపద సృష్టికి సలహా కోరుతున్నారు. చంద్రబాబుని నమ్మితే కొండచిలువ నోట్లో తల పెట్టడమేనని ఎన్నికల ముందు జగన్‌గారు చాలాసార్లు చెప్పారు. అమలు సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తారని కూడా అన్నారు. ఇప్పుడు సరిగ్గా అదే జరిగింది. ఏ హామీ అమలు చేయని చంద్రబాబు, ఏవేవో కారణాలు చెబుతూ, రోజూ గత మా ప్రభుత్వాన్ని నిందిస్తూ, అన్నింటికి మమ్మల్నే బాధ్యులను చేస్తూ, కాలం వెళ్లదీస్తున్నారు.

# వైసీపీ ఫీజు పోరు పోస్టర్ ఆవిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ , జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, నగర మేయర్ హరి వెంకటకుమారి, శాసనమండలి సభ్యురాలు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి, వైఎస్ఆర్సిపి అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకులు కరణం ధర్మశ్రీ, జిల్లా మహిళా అధ్యక్షురాలు రమణకుమారి, మాజీ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు,కార్పొరేటర్లు, మాజీకార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కడ చూసినా జ్వరాలు, ఒళ్ళు నొప్పులు

## చికెన్ గున్యా లక్షణాలు అంటున్న వైద్యులు

గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్

గుమ్మలక్ష్మీపురం, కురుపాం ఏజెన్సీలో ఎక్కడ చూసినా పలువురు జ్వరాలు, ఒళ్ళు నొప్పులు, కీలునొప్పులతో బాధపడుతున్నారు. మూడు నాలుగు రోజుల్లో జ్వరం తగ్గినా కీళ్ల నొప్పులు వాపులు ఒళ్ళు నొప్పులు మాత్రం తగ్గడం లేదు. కొందరైతే నెలలు తరబడి బాధపడుతున్నారు. ఏజెన్సీలోని ప్రతి గ్రామంలో ఈ లక్షణాలతో బాధపడేవారు పెద్ద ఎత్తున కనిపిస్తున్నారు. వీరు స్థానిక వైద్యులతో పాటు చికిత్స నిమిత్తము పార్వతీపురం వెళుతున్న పరిస్థితి ఏర్పడింది. ఏజెన్సీలో ఇంత జరుగుతున్నా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించడం లేదు. ఈ జ్వరాలుకు గల కారణాలు ఏమని తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ జ్వరాలు రాకుండా తీసుకోవలసిన చర్యలను ప్రజలకు వివరించాలి. ఇవి చికెన్ గునియా లక్షణాలని ప్రైవేట్ వైద్యులు చెబుతున్నారు.

# గిరిజన నిరుద్యోగులకు సివిల్స్ కోచింగ్ ఇవ్వాలి

## గిరిజన విద్యార్థి సంఘం నాయకులు సురేష్ డిమాండ్

గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్

పార్వతీపురం ఐటిడిఏ పరిధి ఉమ్మడి జిల్లాలో ఉన్న గిరిజన విద్యార్థులకు, నిరుద్యోగులకు డిగ్రీ పట్టా పొందిన నిరుద్యోగులకు ఐటీడీఏ ఆధ్వర్యంలో ఉచితంగా సివిల్స్ ఉచిత శిక్షణ ఇవ్వాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పల్లా సురేష్ డిమాండ్ చేశారు. పాడేరు ఐటిడిఏ పరిధిలో శిక్షణ ఇస్తున్నారని, మన పార్వతీపురం ఐటిడిఏ పరిధిలో ఇంతవరకు ఎటువంటి గిరిజన యువతకు ఉపాధి శిక్షణలు కూడా ఇవ్వడం లేదని అన్నారు. గుమ్మలక్ష్మిపురం, సాలూరు వైటీసీ కేంద్రాలు దిష్టి బొమ్మలా ఖాళీగా ఉన్నాయని, ఈ మేరకు అధికారులు స్పందించి ఐటిడిఏ ఆధ్వర్యంలో వైటీసీ కేంద్రాలలో నిరుద్యోగులకు ఉపయోగపడే శిక్షణ ఇవ్వాలని గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు పల్ల సురేష్ తదితరులు కోరుతున్నారు.

# వేతన జీవులకు ఆర్థిక వేసులు బాటు

## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు దేవానంద్

గుమ్మలక్ష్మీ పురం ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వేతన జీవులకు రూ 12.75 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు హర్షించదగ్గ పరిణామం అని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకుడు పాలక దేవానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 8వ సారి బడ్జెట్ ప్రవేశ పెట్టి మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులకు భారీ ఊరట కల్పించారన్నారు.20 సంవత్సరాల తర్వాత ఆదాయపు పన్ను స్లాబుల్లో గణనీయమైన సవరణలు చేయడం హర్షనియం అని అన్నారు. జీడిపి అభివృద్ధికి దోహద పడుతుంది అని అన్నారు.

# విల్లూరి దంపతులకు సన్మానం

విశాఖపట్నం. ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్



డాక్టర్ విల్లూరి చక్రవర్తి దంపతులను డాక్టర్ సదా శివరావు అసోసియేషన్ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. మధుం వాడ పరదేశి పాలెం ప్రాంతానికి చెందిన డాక్టర్ సదాశివరావు లేఔట్‌కు అప్రూవల్ ప్లాన్ మంజూరుకు విశేష కృషి చేసిన విల్లూరి డాక్టర్ చక్రవర్తి, తిరుమల దేవి దంపతులను అసోసియేషన్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం డాబాగార్డెన్స్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అసోసియేషన్ సర్వ సభ సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్ శర్మ. పి గుప్తా ఈ మేరకు విల్లూరి దంపతుల కృషిని వివరించారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్ శర్మ, గుప్తాకి, ఆ లేఔట్ సీనియర్ సిటిజన్స్ భీమారావుకి, గంగాధర్‌కి,నాగేశ్వరరావుకి సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విల్లూరి డాక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ లేఔట్ కు అప్రూవల్ ప్లాన్ మంజూరు కోసం ఈ సమస్యను మంత్రి పి. నారాయణ, సీఎం చంద్రబాబు దృష్టికి కూడా తీసుకెళ్లానని చెప్పారు. సుదీర్ఘ కాలం ప్రయత్నించిన తర్వాత 2024 డిసెంబర్‌లో ఎల్‌పీ నెంబర్ మంజూరు చేశారని వివరించారు.

# పర్యాటకులలో జోష్ నింపడానికే ట్రెక్కింగ్

## పర్యాటకులు బాధ్యతతో ప్రకృతిని గౌరవించాలి



పాడేరు, ఫిబ్రవరి 02, మేజర్‌న్యూస్

పర్యాటకులలో ఉత్సాహాన్ని ఉల్లాసాన్ని ధైర్యాన్ని నింపటానికి ఏర్పాటుచేసిన ట్రెక్కింగ్ కార్యక్రమంలో పలువురు యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. అరకు చలి వత్సవ్ కార్యక్రమంలో భాగంగా మూడవ రోజైన ఆదివారం ఉదయం సుంకర మెట్ట కాఫీ ట్రయల్ నుండి సుమారు మూడు కిలోమీటర్లు ట్రెక్కింగ్ చేసి పర్యాటకులలో ధైర్యాన్ని ధైర్యాన్ని నింపారు. పర్యాటక ప్రాంతాలను ప్లాస్టిక్ రహిత ప్రాంతాలుగా మార్చాలన్న జిల్లా కలెక్టర్ ఆశయం మేరకు వారికి కనబడిన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. పర్యాటకులు బాధ్యతలు మెలగాలని, ప్రకృతి పట్ల గౌరవం కలిగి ఉండాలని తెలియజేసే విధంగా ప్రకటి సాగింది. ఈ ట్రక్కింగ్ కు మధ్యప్రదేశ్‌కు చెందిన ఓపి అగర్వాల్ బృందం సపోర్ట్ చేసింది. విశాఖపట్నం జిల్లా జడ్జి ఎం.గిరిధర్, డివిజనల్ ఫారెస్ట్ అధికారి సందీప్ రెడ్డి, సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, స్వాతంత్ర సమరయోధుల మ్యూజియం క్యూరేటర్ పి.శంకర్రావు, తదితరుల ఆధ్వర్యంలో ట్రెక్కింగ్ సజావుగా సాగింది. ట్రక్కింగ్‌లో పాల్గొన్నవారు రకరకాల పక్షుల కూతలు, పలురకాల మొక్కల సువాసనలు, స్వచ్ఛమైన గాలి, వివిధ రకాల మెడిసినల్ ప్లాంట్స్ ఆరోమా ప్రభావాలను అనుభవించామని, ఫోర్ డైమెన్షన్ ఫీల్ పొందామని, ప్రకృతి ఒడిలో మై మర్చిపోయామని ఎంతో పరవశం తో చెప్పారు.

**చలి ఉత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా ముగ్గుల పోటీలు**

అరకు చలి ఉత్సవంలో భాగంగా నిజంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. పాలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు ఎంతో ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నారు. పలువురు మహిళ అధికారులు కూడా ఈ ముగ్గుల పోటీలలో పాల్గొని అందరిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ పోటీలలో మొదటి బహుమతి బి. దేవి, రెండవ బహుమతి ఎల్. మధు శ్రీ, మూడవ బహుమతి యు. సునీత సాధించగా మూడేళ్ల చిన్నారి చిన్మయి పోటీలు పాల్గొని అందర్నీ ఆకర్షించడంతో ఆమెకు కన్సోలేషన్ బహుమతిని అందజేశారు. విజేతలకు బహుమతులు అందజేసిన జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించిందని, స్థానికులే కాకుండా పర్యాటకులు కూడా ముగ్గుల పోటీల్లో పాల్గొనడం గొప్ప విషయమని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎఎస్ఆర్ జిల్లా సంయుక్త కలెక్టర్ డా. ఎం జె అభిషేక్ గౌడ, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి విభిషేక్, డిఆర్ఓ పద్మలత తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ అన్ని వర్గాల వారికీ బాగుంది...!

## బీజేపీ నగర అధ్యక్షుడు పరశురామ రాజు




విశాఖపట్నం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్ :

వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ కేటాయింపులు చేశారని బిజెపి విశాఖ పార్లమెంటు జిల్లా అధ్యక్షులు ఎంఎంఎన్ పరశురామ రాజు అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదరికంలేని సమాజం, రైతులకు పూర్తి సహకారం, తక్కువ ఖర్చుతో విద్యా వైద్యం, నైపుణ్య శిక్షణకు పెద్దపీట వేశారన్నారు. వ్యవసాయ, పెట్టుబడులు, ఎగుమతులకు ప్రోత్సాహం అందించారని చెప్పారు. మధ్యతరగతి వర్గాలకు పన్నుల భారం నుంచి చాల ఉపశమనం కల్పించారని వార్షిక ఆదాయ పన్ను పరిమితి 12 లక్షలకు పెంచడం హర్షనీయమన్నారు. ఎలక్ట్రికల్ వాహనాల ధరలు తగ్గే చర్యలు బాగున్నాయని, లిథియం పై టాక్సేషన్ తగ్గించారని, ఆరు లైఫ్ సేవింగ్ ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీ ఎత్తివేశారని, ప్రతి జిల్లా కు కేన్సర్ చికిత్స కేంద్రాలు ఏర్పాటు మంచి నిర్ణయంగా పేర్కొన్నారు. ఇన్సూరెన్స్ లో వంద శాతం విదేశీ పెట్టబడులకు అవకాశం కల్పించారని, వైద్య విద్యలో పది వేల వరకూ సీట్లు పెంచారని, దేశంలో 50 టూరిజం ప్రదేశాల్లో అభివృద్ధి గణనీయంగా పెరగనుందని కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి 5 లక్షలకు పెంచారని, న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ కింద నిధులు కేటాయింపులు... జలజీవన్ మిషన్‌ను జగన్ ప్రభుత్వం ఉపయోగించుకోలేదని మరో అవకాశంగా 2028 వరకూ పొడిగించ డాన్ని స్వాగతిస్తున్నామన్నారు. దేశాభివృద్ధికి దోహదపడే బడ్జెట్ అని, రాష్ట్రానికి ఏడు నెలల్లో 3 లక్షల కోట్లు కేటాయించారని కొనియాడారు. ప్రధాన కార్యదర్శులు డి. ధనేశ్వరరావు, పి.శ్రీనివాస్, దామోదర్ యాదవ్ పాల్గొన్నారు.

# అవంతిలో ఘనంగా ప్రగ్యాన్ 2క25 మోడల్ పాలీ సెట్ నమూనా పరీక్ష




తగరపువలస, ఫిబ్రవరి 02, మేజర్ న్యూస్ :

స్థానిక అవంతి ఇంజనీరింగ్ ( అటానమస్ ) – పోలిటెక్నిక్ కళాశాలలో అవంతిలో ఘనంగా " ప్రగ్యాన్ 2క25 " పేరుతో మోడల్ పాలీసెట్ నమూనా పరీక్షను ఆదివారము నాడు నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు చెందిన వివిధ పాఠశాలల నుండి సుమారు 2000 మంది విద్యార్థులు హాజరైనారు. ఈ పరీక్షలో అత్యున్నత ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు మొదటి బహుమతిగా 10,000 రూపాయలు నగదును, రెండవ బహుమతిగా 7,000 రూపాయలు నగదును మరియు మూడవ బహుమతిగా 3,500 రూపాయలు నగదును మరియు ప్రశంసా పత్రమును అందచేసినారు. ఈ సాంకేతిక ఉత్సవంలో ఓపెన్ హౌస్, పొలిటెక్నిక్ విద్యార్థులు తయారు చేసిన సుమారు 50 సాంకేతిక నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ సిహెచ్. మురళీకృష్ణ, ప్రిన్సిపాల్, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల, భీమునిపట్నం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగాలు అనేవి సాంకేతిక రంగంలో పుష్కలంగా ఉన్నాయని, పాలిటెక్నిక్ కోర్స్ చదవడం వల్ల మీరు జీవితంలో తొందరగా ఉద్యోగము సాధించవచ్చునని, పాలిటెక్నిక్ కోర్స్ చదవడం వల్ల సాంకేతిక పరిజ్ఞానం ఎక్కువగా పొంది ఉద్యోగ అవకాశాలు పొందడానికి ఎక్కువగా అవకాశాలు కలవు అని ఇటువంటి పాలీ సెట్ నమూనా ఈ పరీక్షలు మీకు చాలా ఉపయోగకరం అని కూడా పిలుపునిచ్చారు. మరో అతిధిగా శ్రీ కె. కమలాకర్ రెడ్డి , హెచ్.ఆర్ హెడ్ అండ్ ఎడ్మిన్, ఎపిటోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్, పైడిభీమవరం, శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థులకు ఫార్మసీ రంగములో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వాటిని సద్విని చేసుకోవాలని సూచించారు. ఈ మోడల్ పాలీ సెట్ నమూనా పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు అవంతి కళాశాలల చైర్మన్, మాజీ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రములను అందించారు. పాలీ సెట్ నమూనా పరీక్షలో వివిధ పాఠశాలలు నుండి వచ్చిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు, విద్యార్థుల తల్లిదండ్రులు అవంతి కళాశాల యజమాన్యమును అభినందించారు. ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ , డైరెక్టర్ డా. ఎ. చంద్రశేఖర్, పాలిటెక్నిక్ ఇంచార్జి ప్రిన్సిపాల్ జగదీష్ , శేషు , ముఖ్య అతిథులను శాలువాలతో సత్కరించి జ్ఞాపకలను అందజేశారు. అధ్యాపకులు, భోదన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాల ముగింపు




భీమునిపట్నం, ఫిబ్రవరి 02, మేజర్‌న్యూస్

భీమిలి ప్రభుత్వం నుంచి పాఠశాల శతాబ్ది ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిసాయి. పూర్వ విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై కేరింతలతో హెూరెత్తించారు. హైస్కూల్ శతాబ్ది ఉత్సవ కమిటీ అధ్యక్షుడుగాడు అప్పలనాయుడు, కార్యదర్శి మైలపల్లి లక్ష్మణ రావు, కోశాధికారి పూసర్ల శ్రీనివాసరావు, కన్వీనర్ మైలపల్లి షణ్ముఖ రావు, సీనియర్ విద్యార్థులు హై స్కూల్ లో పని చేసి పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. భీమిలి హైస్కూల్‌లో చదివిన 86 సంవత్సరాల వయసుగల సీనియర్ విద్యార్థి బిల్లు కలెక్టర్ జె.ఎస్.ప్రకాష్ రావును కమిటీ




పరంగా సత్కరించారు. కాళ్ళ నర్సింగ రావు, ప్రముఖ ఇ.ఎన్. టి.వైద్యులు పూసర్ల గోపాలరావు, రిటైర్డ్ టీచర్ నాగమణి, ఏం.ఏ.టి సాయిబాబా, జగన్మోహన్ రావు, గౌరీ శంకర శాస్త్రి తదితర ఉపాధ్యాయులను సత్కరించారు. భీమిలి హై స్కూల్ 1960 నుంచి 2020 వరకు విద్యార్థులు బ్యాచులు వారిగా ఆహ్వానించి జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా కోల్ ఇండియా జి .ఏం. గా పనిచేస్తున్న 1976-79 బ్యాచ్ కు చెందిన బి. అప్పల రెడ్డి అక్కినేని నాగేశ్వరావు పాటకు చేసిన డాన్స్ హైలెట్ గా నిలిచింది. భీమిలి హై స్కూల్ శతాబ్ది ఉత్సవాలకు ఆర్థికంగా సహాయం చేసిన ఏ. పి., తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల ఎడిషనల్ ఆదాయ పన్నుల శాఖ కమిషనర్ వి. ఏం. మహీధర్ ని కమిటీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ బి. ఎస్. ఎఫ్. కమాండెంట్ , కమిటీ గౌరవ అధ్యక్షులు కె. ఎస్. ఎన్. మూర్తి, బ్రాండెడ్స్ కంపెనీ జి. ఏం. మాదాబత్తుల కాళిదాస్,కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మెన్ కలిగొట్ల శ్రీరామ్, సన్ స్కూల్ అధినేత కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలిపొందిన వారికి ముఖ్య అతిథలు చేతుల మీదుగా బహుమతులు చేశారు.

# కీళ్ల మార్పిడి పై ప్రజలకు అవగాహన అవసరం

## ముగిసిన ఆర్థోవైద్యుల రాష్ట్ర స్థాయి సదస్సు -ఏపీ ఆర్థోసర్జన సొసైటీ అధ్యక్షునిగా అశోక్ కుమార్




విశాఖపట్నం, ఫిబ్రవరి 02, మేజర్‌న్యూస్

కీళ్ల మార్పిడి,వాటి అరుగుదల అందుబాటులో ఉన్న నూతన వైద్య విధానాలు, శస్త్ర చికిత్సలపై గ్రామ స్థాయి నుంచి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఆర్థోవైద్యులు డాక్టర్ గురువారెడ్డి అన్నారు. నవ్యాంధ్ర ఆర్థోపెడిక్ సర్జన్ల అసోసియేషన్, ఆంధ్ర మెడికల్ కళాశాల, కింగ్ జార్జ్ ఆసుపత్రి ఆర్తో విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ పి. శివానంద పర్యవేక్షణలో ఆర్థోపెడిక్ సర్జన్ల రాష్ట్రస్థాయి సదస్సు (ఒసాప్కాన్-2025) ఆదివారం నాలుగో రోజు ఘనంగా నిర్వహించారు.నగరంలోని విఎంఆర్డీఏ చిల్డ్రన్ ఏరీనాలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గురవారెడ్డి మాట్లాడుతూ కీళ్ల మార్పిడికి సంబంధించి ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే తగిన ఇబ్బందులు లేకుండా జీవనం సాగిచవచ్చు అన్నారు.అదేవిధంగా ప్రముఖ ఆర్తో డాక్టర్ కృష్ణ కిరణ్ మాట్లాడుతూ జాయింట్ రీప్లేస్మెంట్, హిప్ రీప్లేస్మెంట్ విభాగాలపై కూడా వైద్యులు, వైద్య విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ వైద్య విభాగానికి సంబంధించి ప్రస్తుతం అందుబాటులో ఉన్న వైద్య సేవలు, తదితర అంశాలపై ఉపన్యాసం చేశారు. అయితే నాలుగు రోజులు పాటు జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సులో ఆరు లైవ్ సర్జరీలు, ఐదు వర్క్ షాపులు నిర్వహించగా 150 మంది వైద్య నిపుణులు, వెయ్యి మంది వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. సదస్సు ముగింపు సందర్భంగా ఆర్గనైజింగ్ చైర్మన్, కేజీహెచ్ సూపర్డెంట్ డాక్టర్ పి. శివానంద సదస్సు సందేశాన్ని తో పాటు వందన సమర్పణ చేశారు. అనంతరం ఆర్థోపెడిక్ సర్జన్ సొసైటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ నూతన అధ్యక్షునిగా సిద్దార్థ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గా వ్యవహరిస్తున్న డాక్టర్ పి.అశోక్ కుమార్ ను నూతనంగా ఎన్నుకున్నారు. ఇప్పటివరకు డాక్టర్ సునంద్ కుమార్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షునిగా వ్యవహరించారు. వచ్చే ఏడాది ఈ రాష్ట్ర స్థాయి సదస్సు కర్నూలు లో నిర్వహి0చాలని ఈ సదస్సు లో నిర్ణయం చేశారు. ఈ ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ శివానంద్ తోపాటు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎల్ఎస్ లోకనాథ్, డాక్టర్ వర్మ. ప్రముఖ ఆర్థో వైద్యులు డాక్టర్ వివికే , డాక్టర్ రమేష్ సేన్. డాక్టర్ విజయ్, డాక్టర్ అశోక్, డాక్టర్ ప్రదీప్ తో పాటు డాక్టర్ లీలాప్రసాద్, ప్రోగ్రామ్ ఇన్చార్జిగా డాక్టర్ భవానిప్రసాద్, కోశాధికారిగా డాక్టర్ ఎం. చంద్రశేఖర్ నాయుడు, కో ఆర్డినేటర్లుగా డాక్టర్ రాజశేఖర్, డాక్టర్, సంతోష్ , పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మార్చి 8 వరకు జివిఎంసిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు

## జివిఎంసి అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి



విశాఖపట్నం, ఫిబ్రవరి 02, మేజర్‌న్యూస్

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయుల నియోజకవర్గం ఎన్నిక నిర్వహణ కోసం భారత ఎన్నికల కమిషన్ జనవరి 29న షెడ్యూల్ను ప్రకటించినదని, సదరు షెడ్యూల్ ప్రకారం ఎన్నికల ప్రవర్తనా నియమావళి జనవరి 29 నుండి మార్చి 8 వరకు అమలులో ఉన్నందున ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2025 మార్చి 8వ తేదీ వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాల్లో తాత్కాలికంగా రద్దు చేయడమైనదని విశాఖపట్నం జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. కావున సదరు ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అనగా మార్చి 8 వరకు ప్రతి సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం నందు, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం తాత్కాలికంగా నిర్వహించబడదని, ఈ విషయమును ప్రజలు, అధికారులకు సమాచారము నిమ్మిత్తం తెలియజేయడమైనదని అదనపు కమిషనర్ తెలిపారు.

# ఎయిర్ కండిషన్ టెక్నీషియన్స్ సంక్షేమానికి కృషి చేస్తా!

## ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ -అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్




విశాఖ రిఫ్రిజిరేషన్ ఎయిర్ కండిషన్ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 7వ వార్షికోత్సవ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే, జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండిషన్ టెక్నీషియన్స్ నిరంతరం ఒడిదుకులు ఎదుర్కొంటూ అనేక ఇబ్బందులతో జీవనాన్ని కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా అసోసియేషన్ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు వుంటాయని తెలిపారు .కార్యక్రమంలో అసోసియేషన్ పెద్దలు, నూతన కార్యవర్గ కమిటీతో పాటు అధిక సంఖ్య లో కార్యవర్గ సభ్యులు, స్థానిక సి.ఐ సింహాద్రి నాయుడు పాల్గొన్నారు.

# గ్రంధాలయానికి అన్ని వసతులు కల్పిస్తాం...

### - జిల్లా గ్రంధాలయ కార్యదర్శి బి.కుమార్ రాజు



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్: కోటబొమ్మాళి గ్రంధాలయానికి అన్ని మౌళిక వసతులు కల్పించి పూర్వపు వైభవం తీసుకువస్తానని జిల్లా గ్రంధాలయ కార్యదర్శి బి. కుమార్ రాజు అన్నారు. ఆయన శనివారం కోటబొమ్మాళి శాఖా గ్రంధాలయాన్ని అకస్మికంగా సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ పనిచేసిన గ్రంధాలయ అధికారి మృతి చెందడంతో ఆ స్థానంలో సంతబొమ్మాళి గ్రంధాలయ అధికారి కె. రామక్రిష్ణను నియమించటం జరిగిందని, ఆయన ఆదివారం, గురువారం రెండురోజులు ఇక్కడ ఇన్‌చార్జ్ బాధ్యతలు నిర్వహించనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్‌వన్‌డిప్యూటీ ల్కైబ్రరీ వివిజీఎస్. శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రబడ్జెట్‌లో రాష్ట్రానికి అధిక ప్రాధాన్యతపై హర్షం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్: కేంద్ర ఆర్థికశాఖామంత్రి నిర్మల సీతారాం శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని అందుకు ప్రధాని నరేంద్రమోదీకి మండల బిజేపీ అధ్యక్షుడు మెట్ట తిరుమలరావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం



ఏపీకి ఎప్పుడు ప్రత్యేక నిధులు మంజూరు చేసి ఇక్కడ ప్రజలకు న్యాయం చేస్తున్నారని అందులో భాగంగానే ఈ బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టుకు రూ. 31వేల కోట్లు నిధులు కేటాయించిందని, అలాగే వివిధ పథకాల రూపంలో అధిక మొత్తంలో నిధులు మంజూరు చేశారని ఆయన తెలిపారు. ఏపీ ప్రజలు తరుపున దేశ ప్రధానికి నరేంద్రమోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన తెలిపారు.

## మారిషస్ పైనాపిల్ అధ్యయానికి కేరళకు

# 36 మంది గిరిజన రైతులు

### పీఓ యస్వంత్ కుమార్ రెడ్డి

సీతంపేట ఫిబ్రవరి 2మేజర్ న్యూస్ మారిషస్ పైనాపిల్ పంటపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించుటకు సీతంపేట, భామిని మండలాలకు చెందిన 36 మంది గిరిజన రైతులు కేరళ కు పయనమయ్యారని ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. రైతులు పయనమయ్యే బస్సును ప్రాజెక్టు అధికారి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ సీతంపేట, భామిని మండలాల్లో ప్రయోగాత్మకంగా చేపడుతున్న మారిసస్ పైనాపిల్ పంటపై అవగాహన కల్పించుటకు సీతంపేట, భామినికి చెందిన 36 మంది గిరిజన రైతులను కేరళ తీసుకువెళ్లి అక్కడ పండిస్తున్న మారిషస్ పైనాపిల్ పంట యొక్క విధానాలపై గిరిజన రైతులకు అవగాహన కల్పించనున్నట్లు




తెలిపారు. అదే విధంగా పైనాపిల్ ప్రాసెసింగ్ యూనిట్లను చూపించి, ప్రాసెసింగ్ విధానాలపై అవగాహన కల్పిస్తామని అన్నారు.వీటితో పాటు ఇతర హార్టికల్చర్ కు సంబంధించిన పంటల యొక్క విధానాలపై క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా అవగాహన కల్పించనున్నట్లు ఈ సందర్భంగా పీవో తెలిపారు. రైతులతోపాటు పీహెచ్‌ఓ వెంకట గణేష్, హెచ్ వో జయశ్రీ, హార్టికల్చర్ అసిస్టెంట్లు దివాకర్, కావ్య తదితరులు వెళ్లారు.ఈ కార్యక్రమం లో ఏపీఓ చిన్న బాబు, డిడి అన్నాదొరతదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ చెక్కును అందజేసిన

# శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి

పోలాకి, ఫిబ్రవరి 02, మేజర్ న్యూస్:- అధైర్య పడవద్దు అన్ని విధాలుగా అండగా ఉంటామని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు.పోలాకి మండలం, కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఇటీవల అనారోగ్య సమస్యతో బాధపడుతున్న గొలివి ధనుంజయ్ వైద్యం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయానిది నుండి గొలివి ధనుంజయ్ కు రూ. 30,786/-చెక్కును అందజేసిశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు గొప్ప మానవత్వం కలిగిన వ్యక్తి అని పేద రోగుల చికిత్సకు అన్ని విధాలుగా సహకరిస్తుండడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎందరో పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆర్.బి రామన్న,పాగోటి అప్పలనాయుడు మాష్టారు, చెట్టు కృష్ణమూర్తి, సిహెచ్ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.



# కవిరిపల్లిలో ముత్యాలమ్మ ఆలయానికి ప్రతిష్ట చేసిన మంత్రి సంధ్యారాణి

**- తండ్రి జ్ఞాపకార్థం సొంత నిధులతో ఆలయ నిర్మాణం - ఆలయ ప్రారంభోత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమం**





మక్కువ , ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ :- రాష్ట్ర గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి వారి స్వగ్రామమైన పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం , కవిరిపల్లి గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి ఆదివారం నాడు ప్రతిష్ట చేశారు. కుల దేవత అయిన ముత్యాల అమ్మవారి ఆలయాన్ని గుమ్మడి సంధ్యారాణి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తన తండ్రి మాజీ ఎమ్మెల్యే జన్ని ముత్యాలు జ్ఞాపకార్థం సొంత నిధులతో నిర్మించారు. ఆలయ ప్రారంభోత్సవ సందర్భంగా అర్చకుల వేదమంత్రాల మధ్య ముత్యాలమ్మ వారి ఆలయానికి ప్రాణ ప్రతిష్ట చేశారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి కుటుంబ సభ్యులతో సహా కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ వారికి పూజలు సమర్పించారు. కవిరిపల్లి గ్రామస్తులు శ్రీ ముత్యాల అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. గిరిజన ఇంటి జన్మించిన శ్రీ ముత్యాలమ్మ వారి ఆలయాన్ని స్వంత నిధులతో మంత్రి గుమ్మడి సంధ్యారాణి నిర్మించడంతో ఈ ప్రాంతీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శ్రీ ముత్యాలమ్మ వారి ఆలయ ప్రాణప్రతిష్ట సందర్భంగా కవిరిపల్లి గ్రామస్తులతోపాటు చుట్టుపక్కల గ్రామాలైన తోటవలస , సన్యాసిరాజపురం , మార్కొండ పుట్టి, బట్టి వలస తదితర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు తో సహా మండలంలో గల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై శ్రీ ముత్యాలమ్మ వారికి భక్తిశ్రద్ధలతో పూజలు అందించారు.

# బాడంగి పోలమ్మ గ్రామ దేవత ప్రతిష్టా మహోత్సవం భారీ అన్న సమారాధన

బాడంగి, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్: బాడంగి గ్రామ ప్రజలు ఇలవేల్పు కోరిన కోరికలు తీర్చే కల్ప వల్లి బాడంగి



పోలమ్మ గ్రామ దేవత నూతన గుడి ప్రారంభోత్సవం మరియు అమ్మ వారి విగ్రహం ప్రతిష్ట మహోత్సవమును గత నెల 31వ తేదీ నుండి ఈనెల రెండవ తేదీ వరకు ఘనంగా నిర్వహించారు ఆదివారం చివరి రోజు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు బాడంగి పోలమ్మ గ్రామ దేవత విగ్రహమును వేద మంత్రాలతో ప్రతిష్టించారు ఈ సందర్భంగా మూడు రోజులు గ్రామ దేవత ఆలయం ఆవరణలో పలు సాంఘిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఆది వారం భారీ అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు దీనిలో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మ వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# 'వాసుపల్లి' కార్యాలయంలో సందడే సందడి..

- దక్షిణ వైసీపీ శ్రేణుల్లో పుట్టినరోజు పండగ హేళ...
- అభిమానులు, యువతతో కలిసి రక్తదానం చేసిన వాసుపల్లి...
- మాజీ ఎమ్మెల్యేకు సర్వమత పెద్దలతో "శతమానం భవతి"
- గణేష్ కుమార్‌కి పూల హారతితో ఘన స్వాగతం...

విశాఖపట్నం, ఫిబ్రవరి 2,మేజర్ న్యూస్ :- దక్షిణ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ జన్మదిన వేడుకలు ఆయా కార్యాలయాల్లో ఆదివారం ఉదయం ఘనంగా జరిగాయి. ఆశీల్లమెట్ట కార్యాలయం వద్ద 29, 30, 31 33, 39, 42, వార్డుల అధ్యక్షులు పీతల వాసు, దశమంతల మాణిక్యాలరావు, దొడ్డి బాపు ఆనంద్, ముక్తా బత్తుల రమేష్, ముజీబ్ ఖాన్, బీశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో వాసుపల్లికి పూల హారతితో ఘనస్వాగతం పలికారు. ముందుగా గజమాలతో సత్కరించి భారీ కేక్ కటింగ్ చేసి వాసుపల్లి కి పుట్టినరోజు శుభాకాంక్షలు ముక్తకంఠంతో తెలిపారు. అనంతరం సర్వమత పెద్దలు హాజరై ప్రార్థనలు చేసి వాసుపల్లి కి ఆశీర్వచనాలు అందజేశారు. అమ్మ బ్లడ్ బ్యాంక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆరు వార్డుల అధ్యక్షుల సారధ్యంలో రక్తదాన శిభిరం నిర్వహించారు. 104 కార్యాలయంలో ఏర్పాటు చేసినా రక్తదాన శిబిరంలో అభిమానులు, యువత తో కలిసి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కూడా రక్తదానం చేయడం విశేషం. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భవిష్యత్తులో వాసుపల్లి గణేష్ కుమార్ ఉన్నత పదవులు అధిరోహించి మరింత మందికి సేవలు అందించాలని ఆకాంక్షించారు. 20 ఏళ్లుగా పరోక్షంగా రాజకీయాల్లో ఉంటూ రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా దక్షిణ నియోజకవర్గ ప్రజలకు నాయకులకు, కార్యకర్తలకు అందించిన సేవలు గుర్తు చేసుకున్నారు.



అనంతరం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పార్టీ పెద్దలకు, నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ప్రేమ కురిపించిన ప్రతి ఒక్కరికి ఊపిరి ఉన్నంతవరకు సాయం మందిస్తానని వెల్లడించారు. నూతనంగా ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఏపీకి అన్యాయం చేశారని మండిపడ్డారు. ఇటీవల విడుదల చేసిన స్టీల్ ప్లాంట్ నిధులు కేవలం అప్పులు తీర్చడానికి మాత్రమే సరిపోయినప్పటికీ, ఏపిలో కూటమి నేతలు మాత్రం సమస్య అంతా తీరిపోయినట్టు భజనలు చేయడం విడ్డూరమన్నారు. అదే మాదిరిగా ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా తూతూ మంత్రంగా చేతులు దులుపుకున్నప్పటికి చంద్రబాబు, పవన్ ల భజన బృందం బడ్జెట్ అద్భుతంగా ఉన్నట్లు ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. ప్రజలు అంత గమనిస్తున్నారని, భవిష్యత్తులో మళ్లీ జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని వాసుపల్లి గణేష్ కుమార్ స్పష్టం చేశారు. వాసుపల్లి గణేష్ కుమార్ పుట్టినరోజు వేడుకలకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో వైసిపి నాయకులు కొండా రాజీవ్ గాంధీ, మాజీ క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ, దొడ్డి కిరణ్,కార్పొరేటర్లు చెన్నా జానకిరామ్, తోట పద్మావతి, వార్డు అధ్యక్షులు కనక రెడ్డి, సర్వేశ్వర్ రెడ్డి, దశమంతుల చిన్ని, దొడ్డి రామానంద్, వాసుపల్లి బంగారమ్మ, లింగం శీను, తాడి రవితేజ, మహమ్మద్ షఖిల్, మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అప్పారావు, వాసర్ల సుబ్రహ్మణ్యం, పిల్లి అప్పారావు, గనగల్ల రామరాజు, డేవిడ్ రాజు, దేవర మహేష్, సూర్య, కొణతాల కృష్ణవేణి, సుధా బోరా శ్రీనివాస్ రెడ్డి, పాటోజు అర్జున్, గురజాపు రవి చింతకాయల వాసు,ఆకుల యేసు, నొల్లు పోతు స్వామి రామబాణం కళాశాల సిబ్బంది కార్యకర్తలు అభిమానులు సౌత్ సోషల్ మీడియా అధ్యక్షుడు బేవర మహేష్ విశాఖ సౌత్ బిసి సెల్ ప్రెసిడెంట్ బొండాడ వెంకట్రావు, పడాల సూర్య కుమార్, కోడ్రి సతీష్, సారిపిల్లి రమనేశ్వర్, ,రాంబాబు, పైబోడి శివ కుమార్, ఉరికిటి శివ పండు, గొర్రిపాటీ శివ, గొలగాని మధూ, పీతల ఉమా మహేష్, లీలా రాజు, పీతల సాయి, గండివలస పెంటయ్య, రాహుల్, నవనీత్, చరణ్ అధిక సంఖ్యలో పాల్గొని వాసుపల్లికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పదో తరగతి పరీక్షలకు ఉపాధ్యాయులు భారీ కసరత్తు

**ఆదివారం ప్రత్యేక తరగతుల నిర్వహణ.. విద్యా శాఖాధికారి ఆకస్మిక తనిఖీలు**



తెర్లాం, ఫిబ్రవరి 2(మేజర్ న్యూస్) మార్చి నెలలో జరుగునున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు శత శాతం ఉత్తీర్ణత సాధించేందుకు తెర్లాం ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహణ ఏర్పాటు చేశారు. ఆదివారం ప్రత్యేక తరగతుల కోసం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మోడల్ పరీక్ష నిర్వహణ చేశారు. విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించేందుకు పలు రకాల ప్రయోగాలను ఉపాధ్యాయుల చేత తీర్చిదిద్దేందుకు మండల విద్యాశాఖ అధికారి జె .త్రినాధరావు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల్లో ఉత్తేజం ఉత్సాహం పోటీ తత్వం పెంపొందించే దిశగా చర్య లు చేపట్టారు. అదే విధంగా ప్రత్యేక తరగతుల నిర్వహణ కోసం పిల్లలకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసి వారికి తగిన సౌకర్యాలు సమకూర్చారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి జె .. త్రినాధ రావు విద్యార్థులతో మమేకమై పదవ తరగతి ఉత్తీర్ణత శత శాతం సాధించేందుకు ప్రతి ఒక్క విద్యార్థి తమ సమయాన్ని వెచ్చించి చదివి విజయం సాధించే దిశగా పయనించాలని ఆయన తన ఆకాంక్ష తెలియజేశారు. అలాగే ఈ ఏడాది జిల్లాలో తెర్లాం ప్రథమ స్థానం దక్కించుకునేలా విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆర్ఆర్ రమేష్ పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దోమలతో పాపం ప్రజలు అనారోగ్యాలు

### - మురుగునీరుతో నిండి ఉన్న కాలువలు
### - పట్టించుకోని పంచాయతీ అధికారి

కురుపాం, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్: కురుపాం మేజర్ పంచాయతీలో పూతికవలస గ్రామంలో కాలువలు నిండిపోయి ఏళ్ళు గడుస్తున్నా కనీసం తీయనటువంటి పరిస్థితి ఇదివరకు పంచాయతీ అధికారులకు గ్రామం నుంచి పలుమార్లు చెప్పిన నిమ్మకు నీరు ఎత్తినట్టే ఇదిగో చేస్తాం అదిగో చేస్తామంటూ మిషన్లో రాలేదు అని కాలం గడిపేస్తున్నారు తప్ప కనీసం కూడా దృష్టి పెట్టినటువంటి అధికారులు ప్రజల ఇబ్బందులు పడుతున్నప్పటికీ పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందని ఇది ఇలాగే ఉంటే పంచాయతీ అధికారులపై పై స్థాయికి తీసుకెళ్ల పరిస్థితి వస్తుందని గ్రామంలో ఉన్న పలు ప్రజలు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి మ్యానువల్ పద్ధతులైన కాలువలు శుభ్రం చేయిస్తారని ప్రజలు కోరుతున్నారు.



# నేటితరం విద్యార్థులలో పోటీ తత్వం అవసరం

బొబ్బిలి, ఫిబ్రవరి 01, మేజర్ న్యూస్: రాష్ట్ర ఆంగ్లభాష ఉపాధ్యాయ సంఘం (డెల్టా) ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 15 వ ఆంగ్ల భాష ప్రతిభ పాటవ పోటీలను డెల్టా అధ్యక్షుడు ఎం విజయ మోహన్ రావు ఆధ్వర్యంలో రాజా కళాశాలలో నిర్వహించారు.ఈ పరీక్షా ప్రశ్నపత్రాలను డెల్టా వ్యవస్థాపకులు మింది గుంప స్వామి, రౌతు రామ్మూర్తి, బొత్స సత్యనారాయణ, నంబియార్ వేణుగోపాలరావు, బొబ్బిలి మండల ఎంఈ ఓ జి .వాసు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బొబ్బిలి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి కే.మోహన రావు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ యుగంలో విద్యార్థులు కేవలం పాఠశాల పరీక్షలనే కాకుండా కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కూడా హాజరు కావాలని కోరారు. గత 15 సంవత్సరాలుగా డెల్టా ఆధ్వర్యంలో ఇంగ్లీష్ టీచర్లు కలిసి విద్యార్థుల కోసం ఇలాంటి పోటీ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లోఇంగ్లీష్ భాషా పరిజ్ఞానం అత్యంత ఆవశ్యకమని చెప్పారు. రాబోయే పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులందరూ ఏ గ్రేడ్ సాధించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా జరిగిన పోటీలకు విజయనగరం ,శ్రీకాకుళం , పార్వతిపురం మన్యం జిల్లాల నుండి అత్యధికంగా 3 47 మంది విద్యార్థులు




హాజరయ్యారు. వీరికి ఆంగ్ల భాష పాఠ్యాంశాలపై పరీక్ష నిర్వహించారు .ఇందులో విజేతల వివరాలు.ఈ మేరకు జెడ్పీ హైస్కూల్ సంబంధించిన ఎస్. జ్యోత్స్న(గుణాన పురం,కొమరాడ మండలం), ఏ.ధరణి, నారన్నాయుడు వలస,బలిజి పేట మండలం,జి.హేమంత్ కుమార్ తె ర్లాం మండలం ప్రథమ,ద్వితీయ ,తృతీయ సాధించగా, మొత్తం 20 స్థానాలకు విజేతలను ఎంపిక చేశారు. విజేతలందరికీ నగదు బహుమతి, జ్ఞాపికలు గ్రామర్ పుస్తకాలు ప్రశంసా పత్రాలు అందజేశారు. పాల్గొన్న ప్రతివారికి మెమోంటోలు, ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సుమారు 46 మంది ఇంగ్లీష్ టీచర్లు పాల్గొన్నారు. బొత్స రత్న కిషోర్‌జి రోజారమణి, బి పరమేశ్వరరావు, ఎం రామకృష్ణ, కే సత్యనారాయణ, జి మహేష్, పి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులు అందరికీ స్నాక్స్ మరియు భోజన సదుపాయాన్ని బొబ్బిలి శాసనసభ్యులు శ్రీ బేబీ నాయన సమకూర్చడం పట్ల డెల్టా టీచర్లు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రత్యేక తరగతులు వినియోగించుకోండి

## ఎంఈఓ ఉప్పాడ శాంతారావు



నరసన్నపేట ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్:
మార్చి 17వ తేదీ నుంచి జరగనున్న పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణతా శాతం పెంచేందుకు 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించేందుకు ఆదివారం ప్రత్యేక తరగతులను జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారని, ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ చక్కగా వినియోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు అన్నారు. ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( బోర్డు ) నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను ఆయన పరిశీలించారు.

# వాహనాలు తనిఖీలు చేస్తున్న ఎస్సై

కురుపాం, ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్:
కురుపాం మండల కేంద్రంలో ఎస్ఐ పి నారాయణరావు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు అనంతరం వాహనాలకు సంబంధించి పత్రాలు కలిగి ఉండాలని తగు జాగ్రత్తలు పాటిస్తూ వాహనాలు నడపాలని వివరించారు వాహందారుల వాహన పత్రాలు లేనటువంటి వాహనాలకు



ఫైన్లు వేసి ఇదివరకు వేసినటువంటి ఫైన్లను కట్టనటువంటి వ్యక్తులకు వెంటనే రుసుములను కట్టించి వాహనదారులకు వాహనం సంబంధించిన పత్రాలు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని వివరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ పి నారాయణరావుతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి అబాకస్ ఛాంపియన్‌గా

# విజ్ఞాన్ విద్యార్థి జశ్వితశ్రీ



నరసన్నపేట ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ :
జిల్లాస్థాయి అబాకస్ గణిత ప్రతిభ పోటీలలో నరసన్నపేట విజ్ఞాన్ విద్యానికేతన్ విద్యార్థి ఇప్పిలి జశ్విత శ్రీ జిల్లాస్థాయి ప్రథమ స్థానం సాధించి అబాకస్ ఛాంపియన్ గా తన సత్తా చాటింది. విశ్వం ఎడ్యుటెక్ సంస్థ వారు శ్రీకాకుళంలో నిర్వహించిన జిల్లాస్థాయి అబాకస్ గణిత ప్రతిభ పోటీలలో 75 పాఠశాలలకు చెందిన సుమారు 700 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న ఇప్పిలి జశ్విత శ్రీ అబాకస్ ఛాంపియన్ గా జిల్లాస్థాయిలో ప్రతిభ చూపడం పట్ల పాఠశాల యాజమాన్య ప్రతినిధులు బాడన నారాయణరావు, ఇప్పిలి రవికుమార్, కలివరపు రామకృష్ణ, పంగ సత్యం, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు. అబాకస్ గణిత ప్రత్యేక శిక్షణను తరగతి ఉపాధ్యాయురాలు పొట్నూరు కళ్యాణి అందించారు. జస్మిత శ్రీ తండ్రి ఇప్పిలి ఈశ్వరరావు కంబకాయ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. తమ కుమార్తె జిల్లాస్థాయి లో అబాకస్ గణిత ప్రతిభ పోటీలలో పాల్గొని అబాకస్ ఛాంపియన్ గా ప్రథమ స్థానం సంపాదించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వం ఎడ్యుటెక్ ప్రతినిధులు, విజ్ఞాన విద్యానికేతన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీలను నిరాస పరిచిన కేంద్ర బడ్జెట్

నెల్లిమర్ల, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్:
కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎస్సీ, ఎస్టీ, బీసీలను నిరాసపరిచిందని వైసిపి ఎస్సీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీను తెలిపారు. నెల్లిమర్లలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆరోగ్యబీమా చేసుకున్నవారి నుంచి జిఎస్టీ వసూలు చేయడం దారుణమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు పారిశ్రామిక వేత్తలుగా అభివృద్ధి చెందడానికి 20 సంవత్సరాల కిందట ప్రవేశపెట్టిన క్రెడిట్ గ్యారెంటీ పథకం ఇంప్లిమెంటేషన్ సక్రమంగా లేదని చెప్పారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించలేదని చెప్పారు. బడ్జెట్ కేటాయింపులో ఏపీకి మొండి చేయి చూపించారని వెల్లడించారు.



## ప్రముఖ సంస్కృతిక సంస్థ కళావేదిక

# 30వ వార్షికోత్సవ వేడుకలు

విశాఖ, ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్:
విశాఖలో ప్రముఖ సంస్కృతిక సంస్థ కళావేదిక 30వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం విశాలాక్షి నగర్ బీవీకే కాలేజీ కళా మందిరంలో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా పలువురు మీడియా జర్నలిస్టులకు,స్కేటింగ్ క్రీడాకారులను ఘనంగా సత్కరించారు.కళావేదిక గౌరవాధ్యక్షుడు కమల్ బైద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ ఉప కులపతి ఆచార్య జీ నాగేశ్వర రావు ముఖ్య అతిధిగా,లెండి కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కే శివరామ కృష్ణ ప్రత్యేక అతిధిగా హాజరయ్యారు. కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు నండూరి రామకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ముప్పై ఏళ్లుగా అనేక సాహిత్య కార్యక్రమాలు నిర్వహించామని,అనేకమంది కళాకారులకు అండగా నిలిచామని తెలిపారు.వార్షికోత్సవాల్లో భాగంగా జర్నలిస్టులను,తమిళనాడు లో నిర్వహించిన 62 వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ లో పాల్గొన్న క్రీడాకారులను సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపడతామని దశలవారీగా విశాఖలో మరింతమంది కళాకారులను,జర్నలిస్టులను సత్కరిస్తామని తెలిపారు. ఆచార్య జీ నాగేశ్వర రావు మాట్లాడుతూ చిన్నారులు తమకు వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.చిన్నారుల్లో ప్రతిభను గుర్తించి సమాజంలో ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలని తల్లితండ్రులకు సూచించారు.విద్యతో పాటు క్రీడల్లో





కూడా రాణించాలని చిన్నతనంనుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని కోరారు. గౌరవాధ్యక్షుడు కమల్ బైద్ మాట్లాడుతూ కళావేదిక ద్వారా నిర్వహించే కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు.అనంతరం సీనియర్ జర్నలిస్టులు కేవీ శర్మ,చిన్ని కృష్ణ,ఆర్ నాగరాజు పట్నాయక్,ఎల్లేశ్వర రావు,సీహెచ్వీఎస్ రామకృష్ణ,వీఎస్ జగన్మోహన్, పైలా దివాకర్,వెంపటి రాజు,వీ వెంకట్,ఆర్ రాజేష్,ఎన్ రమేష్ లను శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు బహుకరించారు.చివరిగా స్కేటింగ్ క్రీడాకారులను,కోచ్ లను కూడా సన్మానించి పతకాలు,ప్రశంసాపత్రాలు బహుకరించారు. కళావేదిక సెక్రెటరీ డాక్టర్ బీ రజని వ్యాఖ్యానం ఆద్యంతం ఆహుతులను అలరించింది.ఈ కార్యక్రమంలో కళావేదిక సంయుక్త కార్యదర్శి పీ ఆర్ ఎన్ వెంకట ప్రభు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.చివరిగా అతిధులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు బహుకరించారు.ఈ సందర్భంగా తమకు జరిపిన సత్కారంపై జర్నలిస్టుల తరపున నాగరాజు పట్నాయక్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఈనెల 4న తోటపల్లి కాలువల ద్వారా సాగునీరు విడుదల

**రబీ సీజన్‌కు సంబంధించి ఆరుతడి పంటలకు సాగునీరు విడుదల**

**ఆరుతడి పంటలతో పాటు చెరువు ల్లో త్రాగునీరు నిల్వ చేసుకోవాలి.. తోటపల్లి పాత రెగ్యులేటర్ ఇరిగేషన్ శాఖ అధికారులు వెల్లడి**

గరుగుబిల్లి, ఫిబ్రవరి 2 ,మేజర్ న్యూస్
తోటపల్లి పాత రెగ్యులేటర్ పరిధిలోని కుడి,ఎడమ కాలువల ద్వారా ఆరుతడి పంటలు పండించు కునేందుకు ఈనెల నాలుగవ తేదీన ఇరిగేషన్ అధికారులు సాగునీరు విడుదల చేయనున్నారు. గత కొద్ది సంవత్సరాల నుంచి కుడి ఎడమ కాలువల ద్వారా రబీ సీజన్ లో ఆరు తడి పంటలు పండించుకు నేందుకు సాగునీరు విడుదల చేయాలని రైతు లు పలుమార్లు ఇరిగేషన్ అధికారుల ను కాలువల పరిధిలోని ఆయా గ్రామాల రైతులు కోరినప్పటికీ అభి వృద్ధి పనుల నేపథ్యంలో రబీ సీజన్ కి సంబంధించి ఆరుతడి పంటలు పండించుకునేందుకు సాగునీరు విడుదల చేయలేమని తెలియజేస్తుం డేవారు. అయితే ఈఏడాది రబీ సీజ న్ కి సంబంధించి పాత రెగ్యులేటర్ కుడి ఎడమ కాలువల పరిధిలోని ఆయా గ్రామాల రైతులు ఆరుతడి పంటలు పండించుకునేందుకు సాగు నీరు విడుదల చేయాలని అధికారు లపై ఒత్తిడి తెచ్చారు. దీంతో రబీ సీజన్ కు సంబంధించి కుడి ఎడమ కాలువల ద్వారా ఆరుతడి పంటల పండించుకునేందుకుగాను ఈనెల నాలుగో తేదీన సాగునీరును విడు దల చేయనున్నారు.



# కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్ర రాష్ట్రానికి తీవ్ర ద్రోహం...!

## సిపిఎం విమర్శ

పార్వతీపురం, ఫిబ్రవరి 02, మేజర్ న్యూస్ :
పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ కు తీవ్ర నష్టం చేసేదిగా ఉందని సిపిఎం పార్టీ నాయకులు బి వి రమణ, గొర్లీ వెంకటరమణ విమర్శించారు.ఈ మేరకు ఆదివారం పార్వతీపురం కలెక్టర్ కార్యాలయం ఎదుట కేంద్ర బడ్జెట్ కు నిరసనగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభజన చట్టంలో పేర్కొన్న కేంద్ర విద్యా సంస్థలైన గిరిజన యూనివర్సిటీ, ఐఐటి ఎన్ఐటి ,త్రిబుల్ ఐటీ, కడప ఉక్కు పరిశ్రమకు కనీస కేటాయింపులు కూడా ఈ బడ్జెట్ లో చేయలేదని, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కు గతంలో కేటాయించిన కేటాయింపుల కంటే తక్కువ కేటాయింపులు చేశారని, ఆంధ్ర రాష్ట్రానికి ఎంతో ముఖ్యమైన విశాఖపట్నం రైల్వే జోన్ కు, మెట్రో రైల్ ప్రాజెక్టుకు ఎలాంటి కేటాయింపులు ఈ బడ్జెట్ లో చేయలేదని విమర్శించారు. వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కేటాయించాల్సిన కేటాయింపులు కూడా ఈ బడ్జెట్లో చేయలేదని విమర్శించారు. రాజధాని అమరావతి నిర్మాణానికి గతంలో ప్రపంచ బ్యాంకు నుండి ఇచ్చిన అప్పు తప్ప బడ్జెట్లో ఎలాంటి కేటాయింపులు చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి,మౌలిక వసతులు కల్పనకు, నీటి పారుదల ప్రాజెక్టులకు ఎలాంటి కేటాయింపులు కూడా ఈ బడ్జెట్ లో చేయకపోవడం విచారకరమని విమర్శించారు, ప్రభుత్వ రంగంలోని ఎల్ఐసి తో సహా ఇతర ఇన్సూరెన్స్ సంస్థలను 100 శాతం ప్రైవేటీకరణ చేసేందుకు ఈ బడ్జెట్లో



రూపకల్పన చేయడం మరీ దుర్మార్గమని విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చని ఈ బడ్జెట్ ను అధికార కూటమి సమర్థించడం దుర్మార్గమని అన్నారు... ఇప్పటికైనా రాష్ట్రంలోని అధికార కూటమి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి విభజన చట్టంలో పేర్కొన్న హామీలను నెరవేర్చే విధంగా కేటాయింపులు చేసేందుకు పూనుకోవాలని లేనియెడల ఈ ప్రభుత్వం కూడా ప్రజాగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దావాల రమణారావు, ఎం ఉమామహేశ్వరి, బంకురు సూరిబాబు, సంచాన ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక పరిణితి

## భీమిలి ఎమ్మెల్యే గంటా

విశాఖపట్నం, ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్:
బి గెలుపు, ఓటములను ఒకేలా తీసుకునే పరిణితిని క్రీడలు అందిస్తాయని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆఫీసర్స్ క్లబ్ లో జరుగుతున్న 18 వ ఆలిండియా సీనియర్ టెన్నిస్ చాంపియన్ షిప్ పోటీల్లో విజేతలకు ఆదివారం ఆయన బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడమే విజయంతో సమానమన్నారు. పిల్లలను



కేవలం చదువుకే పరిమితం చేయకుండా క్రీడలు, ఉన్నత విలువలు నేర్పించి మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఒలింపిక్స్, అంతర్జాతీయ క్రీడల్లో పతకాలు సాధించడం ద్వారా అనేక చిన్న దేశాలు ప్రపంచ వ్యాప్తంగా ఉనికి చాటుకుంటున్నాయని, క్రీడలకు అంతటి శక్తి ఉందని వివరించారు. గతంతో పోల్చుకుంటే క్రీడల్లో రాణించే క్రీడాకారులకు ప్రకటించే అవార్డులు, రివార్డుల స్థాయి గణనీయంగా పెరిగిందన్నారు. మాజీ డీజీపీ నండూరి సాంబశివరావు, జీఎస్టీ కమిషనర్ ఎం.ఎన్. నాయక్, డాక్టర్ శాంతారావు, ఊర్మిళ గజపతిరాజు, డాక్టర్ లక్ష్మణరావు, సతీష్, పి.ఎస్.ఎన్. రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆరిక తోట వద్ద డైనమిక్ వాహనాలు తనిఖీ

రామభద్రపురం, ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్:
మండల పరిధిలో ఆరిక తోట వద్ద సభ ఇన్స్పెక్టర్ వెలమల ప్రసాదరావు ఆధ్వర్యంలో డైనమిక్ వాహనాలు తనిఖీ నిర్వహించారు ముఖ్యంగా ఈ వాహనాలు తనిఖీల్లో సంబంధిత పత్రాలు తనిఖీ చేయడంతో పాటు వాహన సోధుకులకు మద్యం తాగి నడపడం వల్ల ప్రమాదాలు నివారణ హెల్మెట్ ఉపయోగం లైసెన్స్ బీమా సౌకర్యం మైనర్లకు వాహనాలు ఇవ్వడం వంటి వాటిపై కౌన్సిలింగ్ ఇచ్చారు అలాగే గంజాయి ఇతర మత్తు పదార్థాలు రవాణాపై కూడా కారు ఇతర పెద్ద వాహనాలు ను ముమ్మరంగా తనిఖీ నిర్వహించారు హెల్మెట్ వాడకం వల్ల కలిగే ఉపయోగం వివరిస్తూ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు అలాగే. ధ్రువపత్రాలు లేని వాహనాలకు అపరాధ రుసుము వేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

గాజువాక, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్
గాజువాక హైస్కూలు లో 1990-1991 సంవత్సరాల్లో 10వ తరగతి కలసి చదువుకున్న అప్పటి పూర్వ విద్యార్థులు అందరూ ఆదివారం ఉదయం హైస్కూలు మైదానంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ తనతో



కలిసి 1991 లో 10వ తరగతి చదువుకున్న స్నేహితులు అందరూ 34 సంవత్సరాల తరువాత కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఒక వాట్స్ గ్రూప్ ఏర్పాటు చేసి ప్రతి రోజూ అందరూ కష్ట సుఖాలను తెలుసుకుంటూ ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటూ ఉంటున్నామన్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెల మొదటి వారం కలుసుకొని పిక్నిక్ లా జరుపుకుంటామని అన్నారు. అందరూ కలసి మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత హౌసీ, కబడ్డీ, మ్యూజికల్ చైర్ వంటి ఆటలు ఆడుతూ రోజంతా సరదాగా గడుపుతూ ప్రతి ఒక్కరికి గుర్తుగా బహుమతులు ఇవ్వడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ నర్సింగ్, టిడిపి నాయకుడు చట్టి గోపి,శ్రీ డిజిటల్ బాలాకుమార్,ఫోటో గ్రాఫర్ మోహన్, సాఫ్ట్వేర్ కంపెనీ మేనేజర్ కృష్ణారెడ్డి, నూకరాజు, శంకర్, కృష, సతీష్, రబ్బానీ, ఫాతిమా,లక్ష్మీ,తిరుపతి,శ్రీను,శైలజ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో "చదవడం మాకిష్టం"

## గ్రంథాలయ నిర్వాహకులు నల్ల మధుసూధనరావు

## విద్యార్థులకు పలురకాల ఆటలు పోటీలు



గరుగుబిల్లి ,ఫిబ్రవరి2, మేజర్ న్యూస్:
మండల కేంద్రంలోని శాఖా గ్రంథాల యంలో జిల్లా గ్రంథాల యసంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మి ఆదేశాలు మేరకు ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమంను నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా పద్యంలు,గద్యంలు, మరియు చదరంగం, క్యారంబోర్డు, కబడ్డీ పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. ఈసందర్భంగా శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో విద్యా ర్థులకు ఎంతో ఉపయోగపడే పలురకాల పుస్తకాలను సిద్ధం చేశా మని వీటిని చదువు కోవాలని కోరారు. పోటీ పరీక్షలకు ఉపయోగ పడే పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయ న్నారు. గ్రంథాలయలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమను విజయ వంతంగా నిర్వహించడంతో పాటు విద్యార్థులకు చదువుపై ఆసక్తి కలిగించేలా పలు కార్యక్ర మాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం నిర్వహించిన చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని గ్రంథాలయ నిర్వాహకులు మధు సూదనరావు తెలిపారు. ఈకార్య క్రమంలో పాఠకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# కర్రసాములో శ్రీ జ్ఞాన జ్యోతి విద్యార్థి జిల్లాస్థాయి ప్రథమ స్థానం..

నరసన్నపేట ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్:
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న రథసప్తమి సందర్భంగా శ్రీకాకుళంలో నిర్వహించిన వివిధ రకాల క్రీడా పోటీలలో భాగముగా నిర్వహించిన కర్రసాము పోటీలలో నరసన్నపేట శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాల విద్యార్థి కె. యుగంధర్ జిల్లాస్థాయి ప్రథమ స్థానాన్ని సాధించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం డిఎస్పి చేతుల మీదగా బహుమతిని అందజేసిన నిర్వాహకులు. యుగంధర్ ప్రతిభ పట్ల శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాల యాజమాన్య సభ్యులు వెలమల భాస్కరరావు, బోర రామారావు, తర్ర సత్యనారాయణ, పాగోటి లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.



# పర్యాటకుల్లో జోష్ నింపేందుకే ట్రెక్కింగ్



అరకులోయ, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్: దేశ,విదేశీ పర్యాటకులను ఉత్సాహపరిచి ఆకర్షించేందుకే అరకు చలి పండుగ సందర్భంగా ట్రెక్కింగ్ నిర్వహించారు.అరకు చలి ఉత్సవాల్లో భాగంగా పర్యాటకశాఖ,పాడేరు ఐటీడీఏ సంయుక్తంగా ఈ సాహస క్రీడ పోటీలను యువత కోసం ఏర్పాటు చేశాయి.సుంకరమెట్ట కాఫీ తోటల నుంచి గాలికొండ మలుపు రోడ్డు వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర ఏర్పాటు చేసిన ట్రెక్కింగ్ లో వివిధ ప్రాంతాలకు చెందిన యువతీ, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విశాఖపట్నం జిల్లా జడ్జి ఎం.గిరిధర్, పాడేరు అటవీ శాఖ అధికారి సందీప్ రెడ్డి, సబ్ డి ఎఫ్ ఓ. ఉమామహేశ్వరి, స్వాతంత్ర సమరయోధుల మ్యూజియం క్యూరేటర్ పి.శంకరరావు ఆధ్వర్యంలో మధ్యప్రదేశ్ కు చెందిన ఓపి. అగర్వాల్ బృందం సహకారంతో ట్రెక్కింగ్ సజావుగా సాగింది. ట్రెక్కింగ్ లో పాల్గొన్న యువత అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్. దినేష్ కుమార్ సూచనల మేరకు మార్గమధ్యంలో పడి ఉన్న ప్లాస్టిక్ సీసాలు, గ్లాసులు, సంచులు, ఇతర వ్యర్థ పదార్థాలను తొలగించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు. ఈ సందర్భంగా ట్రెక్కింగ్ లో పాల్గొన్న యువతీ, యువకులు విలేకరులతో మాట్లాడుతూట్రెక్కింగ్ సమయంలో అటవీ ప్రాంతంలో రకరకాల పక్షుల కూతలు, వివిధ రకాల మొక్కలు, మెడిసిన్ ప్లాంటేషన్లను తిలకిస్తూ, స్వచ్ఛమైన చల్లని గాలి పీలిస్తూ ఉత్సాహంగా ట్రెక్కింగ్ ప్రక్రియను పూర్తి చేశామన్నారు.ట్రెక్కింగ్ ను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ ప్రారంభించారు.ట్రెక్కింగ్ లో పాల్గొన్న యువతను కలెక్టర్ తో పాటు అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ్,పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ అభినందించారు.

# అద్భుతం.. అపురూపం

- 5000 మందితో సూర్య నమస్కారాల కార్యక్రమం
- ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాం
- ప్రజలు ఉత్సవాల్లో స్వచ్ఛందంగా పాల్గొనాలి
- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం, ఫిబ్రవరి 02, మేజర్ న్యూస్: అరసవిల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి రథసప్తమి ఉత్సవాలను పురస్కరించుకొని 80 అడుగుల రోడ్డులో నిర్వహించిన సూర్య నమస్కార కార్యక్రమం అద్భుతం... అపురూపమని ఎమ్మెల్యే గుండు శంకర్ కొనియాడారు. రథసప్తమి సందర్భంగా ఆదివారం ఉదయం 80 వ రోడ్లు సూర్య నమస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ విలేకరులతో మాట్లాడుతూ రథసప్తమిని రాష్ట్ర పండుగ చంద్రబాబు నాయుడు అంగీకరించడం గొప్ప విషయం అన్నారు. వెంటనే ఉత్సవాలను రాష్ట్ర పండుగగా అధికారికంగా ఉత్తర్వులు తీసుకురావడంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చం నాయుడుల కృషి మరువలేనిది అన్నారు. రథసప్తమి ఉత్సవాల సందర్భంగా హెలికాప్టర్ టూరిజంను కూడా ప్రారంభిస్తామని చెప్పారు. మూడు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించుకునే ఈ ఉత్సవాల్లో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సూర్య నమస్కారాల కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు, ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చం నాయుడులు ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారని వారి ఆదేశాల మేరకు అన్ని కార్యక్రమాలు పూర్తి చేసినట్లు వివరించారు.

# అంగరంగ వైభవంగా రథసప్తమి వేడుకలు ప్రారంభం

**హెలికాప్టర్ రైడ్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు**

**అట్టహాసంగా సాగుతున్న సాంప్రదాయ క్రీడా పోటీలు - ప్రజలు వేడుకల్లో పాల్గొనాలని ఎమ్మెల్యే శంకర్ పిలుపు**

శ్రీకాకుళం, ఫిబ్రవరి 02, మేజర్ న్యూస్: రాష్ట్ర పండుగ అరసవల్లి శ్రీ సూర్యనారాయణస్వామి రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. రథసప్తమి వేడుకల సందర్భంగా ఈ నెల 4 వరకు శ్రీకాకుళం నగరంలోని "డచ్" భవనం ప్రాంగణంలో హెలికాప్టర్ ద్వారా విహరించే అవకాశాన్ని ప్రభుత్వ యంత్రాంగం కల్పిస్తూ కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్‌లు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ట్రిప్పుకు విహరించే కాలం 5 నిమిషాలుగా నిర్ణయించామని, ఒక్కొక్కరికి టికెట్ ధర రూ.1800 రెండేళ్లు లోపు పిల్లలకు ప్రవేశం లేదని చెప్పారు. ఆన్ లైన్ ద్వారా టికెట్స్ పొందడం తెలియని ప్రజల కోసం శ్రీకాకుళం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ని ఏర్పాటు చేశామని వివరించారు. హెలికాప్టర్ రైడ్ బుక్ చేసుకున్న తేది, సమయానికి అనుగుణంగా ఫిబ్రవరి 2, 3, 4 తేదీలలో ఉదయం 9.00 గం. నుండి సాయంత్రం 5.30 గం.ల మధ్య ఉంటుందన్నారు. హెలికాప్టర్ ద్వారా విహరించే అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని యంత్రాంగం ఒక ప్రకటనలో కోరారు. టికెట్ల బుకింగ్ కోసం heliride.arasavallisungod.org వెబ్సైట్ ను సందర్శించాలని సూచించారు. అలాగే నగరంలోని ఏడురోడ్ల కూడలిలో సాంప్రదాయ క్రీడలైన కర్రసాము, సంగిడి పోటీలు, వెయిట్ లిఫ్టింగ్, వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని చెబుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తూ స్పోర్ట్స్ కోటాను మూడు శాతానికి పెంచిందన్నారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# సిక్కోలు చిత్రాలు సక్సెస్ కావాలి

**- సినిమా పోస్టర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గొండు శంకర్**

శ్రీకాకుళం, ఫిబ్రవరి 02, మేజర్ న్యూస్ త్రిపుర మూవీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై నిర్మిస్తున్న సిక్కోలు చిత్రాలు సినిమా సక్సెస్ కావాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ఆకాంక్షించారు. నగరంలోని బలగ మెట్టు శివాలయంలో సిక్కోలు చిత్రాలు సినిమా టైటిల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తెలుగు చిత్ర పరిశ్రమలో సిక్కోలు ఎందరో తమ ప్రతిభను నిరూపించుకున్నారని, అదే కోవలో సిక్కోలు చిత్రాలు యూనిట్ కూడా విజయం



సాధించాలన్నారు. మంచి సందేశాత్మకమైన కథతో సిక్కోలు చరిత్రను ప్రజలకు తెలియజెప్పే రీతిలో సినిమాను నిర్మించాలని శంకర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినిమా నిర్మాణం ఎంతో ఖర్చుతో కూడుకున్నదని, అయినప్పటికీ ఆ ఖర్చును భరిస్తూ నిర్మాతలు సినిమాలు తీస్తున్నారని తెలిపారు. ప్రేక్షకులు సినిమాను ఆదరించి ఆదుకోవాలని కోరారు. ప్రస్తుతం ప్రజలు ఎక్కువగా ఇంటి వద్దనే ఉంటూ ఓటీటీలో సినిమాలు చూస్తున్నారని, సినిమాను హాలులో చూడడం ద్వారా సినిమా రంగంపై ఆధారపడిన ఎందరో కార్మికులు కాస్త ఊరట లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, సినిమా యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# చలి పండుగలో ప్రత్యేక ఆకర్షణగా రంగోలి పోటీలు

అరకులోయ, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్: అరకు చలి ఉత్సవాల ముగింపు రోజు ఆదివారం నిర్వహించిన రంగోలి పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.స్థానిక గిరిజన సంస్కృతి మ్యూజియం ఆవరణలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. నియోజకవర్గం పరిధిలోని అనంతగిరి, అరకులోయ, డుంబ్రిగుడ మండలాల నుంచి తరలివచ్చిన మహిళలు, యువతులు రంగోలి పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారిలో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న మహిళలు ఉండడం విశేషం.ఈ పోటీల్లో ప్రథమ



స్థానంలో బి.దేవి నిలువగా,ద్వితీయ స్థానాన్ని ఎల్.మధుశ్రీ,యు. సునీత తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ విజేతలకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ జ్ఞాపికలు, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.మూడేళ్ల వయస్సు గల చిన్నారి చిన్మయి రంగోలి పోటీల్లో పాల్గొని అందర్నీ ఆకర్షించడంతో ఆ చిన్నారికి కన్సోలేషన్ బహుమతి అందజేశారు.అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తో కలిసి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ ముగ్గులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ్, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్, పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్,జిల్లా రెవెన్యూ అధికారి పద్మలత తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా భూలోకమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 2,మేజర్ న్యూస్ : మండలంలో నౌపడ గ్రామం లో శ్రీ భూలోకమ్మ తల్లి నూతన ఆలయ ప్రతిష్ట లో భాగంగా మూడవరోజు శాస్త్రోక్తంగా వేద పండితుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు . భూలోకమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట లో భాగంగా ఉదయం 9:19 నిమిషములకు యంత్రస్థాపన, అమ్మవారి ప్రాణప్రతిష్ట, కలస స్థాపన,అమ్మవారికి





పూజ, మహా పూర్ణాహుతి కార్యక్రమాలు భక్తుల సమక్షంలో నిర్వహించారు. అనంతరం జరిగిన భారీ అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దల్లి రాజు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, పెద్దవీధి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కుంభమేళాకు వెళ్లి వస్తూ మహిళ దుర్మరణం

## డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే జరిగిందంటున్న బంధువులు



పూసపాటిరేగ, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్: కుటుంబ సభ్యులతో కలిసి కుంభమేళా సౌజన్యకు వెళ్లి దర్శనాలన్నీ పూర్తి చేసుకొని తిరిగి వస్తుండగా రహదారి ప్రమాదంలో కింగువ సౌజన్య (45) దుర్మరణం చెందడంతో నా కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ ప్రమాదం పూసపాటిరేగ మండలంలోని కనిమట్ట జాతీయ రహదారి వద్ద ఈ ఘటన ఆదివారం చోటు చేసుకుంది. విశాఖపట్నం జిల్లా కోతులు మల్లయ్య పాలెం చెందిన కింగువ సౌజన్య భర్త రవికుమార్ తన అత్తగారైన భవాని, కుమారుడు హృదయ్, కుమార్తె హన్సిక లతో కలిసి తన స్నేహితుడి ఇన్నోవా కారులో జనవరి 27న కుంభమేళాకు వెళ్లారు. కుంభమేళా తో పాటు తీర్థయాత్రలన్నీ పూర్తి చేసుకొని పోతున్న మల్లాయ పాలెం కు అరగంటలో చేరుకునేందుకు అతి వేగంతో వెళ్తున్న కారు తలిమెట్ట వద్ద ముందు వెళ్తున్న లారీని బలంగా ఢీ కొట్టడంతో రవికుమార్ భార్య అయిన సౌజన్య అక్కడక్కడే దుర్మరణం చెందింది. మిగిలి ఉన్న వారు కూడా గాయాలు కావడంతో 108 వాహనంలో విజయనగరం మెడికేర్ హాస్పిటల్ లో చేరారు.డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగం వలనే ఈ ప్రమాదానికి కారణమని ఎస్సై రవికుమార్ ఎస్సై దుర్గాప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.




# తూ తూ మంత్రంగా చెక్ పోస్ట్

## ఇది కోట్టకి చెక్ పోస్ట్ వద్ద పరిస్థితి

రామభద్రపురం, ఫిబ్రవరి 2,మేజర్ న్యూస్ : ఒరిస్సానుంచి అక్రమంగా అక్రమంగా తరలివస్తున్న గంజాయి రవాణా నిరోధించడానికి కొట్టక్కి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లో ఎటువంటి సౌకర్యాలు లేకపోవడంతో పోలీస్ సిబ్బంది ఆగచోట్ల గురవుతున్నారు ప్రధానంగా ఇక్కడ పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించలేదు ఇటీవల భారీ ఎత్తున వాహనాల్లో గంజాయి అక్రమంగా తరలిస్తున్న నేపథ్యంలో ఈ చెక్ పోస్ట్ అధికారులు ఏర్పాటు చేసిన విషయం విదత మే ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఏటువంటి సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు 24 గంటలు విధులు లో ఉంటున్న సిబ్బంది కనీసం టెంట్ కూడా ఏర్పాటు చేయలేదు కనీసం తాగునీరు మరుగుదొడ్డి కానససదుపాయాలు లేవు ఈ జాతీయ రహదార గుండా నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగుతున్నాయి హెడ్ కానిస్టేబుల్ పోలీస్ మాత్రమే నియమించారు వీరిద్దరూ కావడంతో తనిఖీ చేయడానికి ఇబ్బంది పడుతున్నారు ఈ మార్గం అన్న పెద్ద ఎత్తున రవాణా అవుతున్న గంజాయని ఇద్దరు ఎలాగో నిరోధించగలరని సందేహాలు ఎత్తుమవుతున్నాయి ఒరిస్సా సరిహద్దు 40 కిలోమీటర్లు దూరంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ఇటీవల 1000 కిలోల పైబడి గంజాయిని రామభద్రపురం పోలీసులు పట్టుకున్న విషయం విధితమే కనీసం విద్యుత్ సౌకర్యాలు లేకపోవడంతో రాత్రి విధి నిర్వహణలో ఉంటున్న సిబ్బంది చిమ్మి చీకట్లో విధులు నిర్వహిస్తున్నారు చీకటి పడిన తర్వాత గంజాయి వంటి నిషేధ పదార్థాలు ఈ మార్గంలో తరలిస్తున్నారు ఈ నేపథ్యంలో ఇక్కడ చెక్ పోస్ట్ సిబ్బందికి వసతులు కల్పించవలసి ఉన్నది.

# చిత్తడి నేలల పరిరక్షణ మన భవిష్యత్‌కు రక్షణ

## - నేషనల్ గ్రీన్ కోర్ కో ఆర్డినేటర్ లోకేశ్వరరావు



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 2,మేజర్ న్యూస్ :**
భూమి పై ప్రాణికోటి మనగడకు చిత్తడి నేలలే మూలమని నేషనల్ గ్రీన్ కోర్ క్లస్టర్ కో ఆర్డినేటర్ టి.లోకేశ్వర రావు అన్నారు. ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ఎన్జిసి డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోరుభద్ర లో ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లోకేశ్వర రావు మాట్లాడుతూ చిత్తడి నేలలు సహజ నీటి శుద్ధి కేంద్రాలుగా వర్షపు నీటిని భూగర్భానికి చేరుస్తూ పర్యావరణ సమతుల్యతను కాపాడే అద్భుత నేలలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ మాట్లాడుతూ చిత్తడి నేలలు భూకంప ఉధృతిని తగ్గించడంలో, వాతావరణ మార్పులను నియంత్రించడంలో, జీవ వైవిధ్యాన్ని కాపాడటంలో కీలక భూమిక పోషిస్తాయని అన్నారు. జీవశాస్త్ర ఉపాధ్యాయులు డి.ఉమాశంకర్ మాట్లాడుతూ కాలుష్య కారకాలు గ్రహించి నీటి నాణ్యతను పెంచడంలో చిత్తడి నేలలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని అన్నారు.ఈ సందర్భంగా " "చిత్తడి నేలల పరిరక్షణ – ఆవశ్యకత" మీద విద్యార్థులకు డిబేటింగ్ మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.అనంతరం చిత్తడి నేలలు పరిరక్షణకు ప్రజలు నడుము బిగించాలని నినాదాలు చేస్తూ విద్యార్థులు చేత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాడాన రాజు,ఉపాధ్యాయులు టి.లోకేశ్వర రావు, డి.ఉమా శంకర్, వెంకట రెడ్డి, కె.త్రినాథ రావు, డి.ఉమాదేవి,కె.రమణమ్మ, టి.విజయ లక్ష్మి, బి.నాగమణి, కె.తవిటి రెడ్డి, బి.రజని, జి.జగదాంబ, బి.శ్రీనివాసరావు, పి.తిరుపతి రావు, శంకర రావు, గోపాలరెడ్డి, కమల కుమారి, సుశీల దేవి, సాయి శివాని, కృష్ణ, త్రివేణి, పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు.!

### ఎన్నికలు పూర్తయ్యే వరకూ గీవన్స్‌కు రావద్దు.!

### మండల అధికారులు ఎమ్మార్వో, ఎంపిడిఓలు విజ్ఞప్తి.!

**మెరకముడిదాం ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్:**
మెరకముడిదాం మండల అధికారులు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ను పగడ్బందీగా అమలు చేస్తున్నారు. ఇందులో బాగంగా మండల రెవెన్యూ కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం లో ప్రతీ సోమవారం జరిగే గ్రీవన్స్ ను జనవరి 28 వరకు గ్రీవెన్స్ రద్దు చేస్తున్నట్లు మండల రెవెన్యూ అధికారి అజూ రఫీ జాన్, ఎంపీడీఓ జె. భాస్కరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం నాటికి మండలంలో గల వివిధ పార్టీలకు చెందిన కటౌట్లును, ప్రకటనలును సిబ్బందితో తొలగించారు. ఇటీవల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సందర్భంగా అధికారులు తీసుకున్న చర్యలపై వివిధ రాజకీయ పార్టీలు సంతృప్తిని వ్యక్తం చేశాయి. మండలంలో ప్లెక్సీలు, కటౌట్లు తొలగించడం లోనూ, ఎన్నికల కోడ్ ఉన్న సందర్భంలో ఉన్న నిబంధనలను





ప్రజలకు చేరవేయడంలోనూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసేందుకు రెవెన్యూ యంత్రాంగాన్ని ఎమ్మార్వో అజూ రఫీ జాన్ అప్రమత్తం చేశారు. కాగా మండలంలో గల వివిధ కార్యాలయాల అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక నేడు నిర్వహిస్తున్నారా! లేదా! అనే సందేహం తొలగి పోయింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు దృశ్య జనవరి 28 న ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. సాధారణంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నాటి నుండి ఎన్నికలు పూర్తయ్యే వరకు వివిధ శాఖల కార్యాలయాల్లో ప్రజల సమస్యల కొరకు పెట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దవుతూ ఉంటుంది. ఇందులో భాగంగానే గ్రీవెన్స్ రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విజ్ఞప్తిని సమస్యలపై మండల కేంద్రానికి వచ్చే అర్జీదారులు గ్రహించాలని ఎమ్మార్వో , ఎంపీడీఓ కోరారు.

## మే 4న గొల్లపల్లి దాడితల్లి అమ్మవారు జాతర మహోత్సవాలు

### - ప్రకటించిన ఉత్సవ కమిటీ సభ్యులు



**బొబ్బిలి, ఫిబ్రవరి 02: మేజర్ న్యూస్:**
బొబ్బిలి దాడి తల్లి అమ్మవారి జాతర మహోత్సవ తేదీలను ఆదివారం ఉత్సవ కమిటీ సభ్యులు ప్రకటించారు.ఈ మేరకు ఉత్సవ కమిటీ సభ్యులు మండలం జనార్ధన్, వజ్జి రవి, సర్వసిద్ది హేమంత్ ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు సమక్షంలో ఉత్సవ తేదీలు ఖరారు చేయడం జరిగింది .మార్చి 10వ తేదీ సొమవారం అమ్మవారుని ఊరులోకీ తెచ్చుటకు, ఏప్రిల్ 6వ తేదీ ఆదివారం సిరిమాను ఊరులోకి తెచ్చుటకు నిర్ణయించారు. మే 4 వ తేదీ ఆదివారం దేశితల్లి వారాలు, మే 5 వ తేదీ సొమవారం ఉయ్యాలకంబాలు,మే 6 వ తేదీ మంగళవారం సాయంత్రం సిరిమానోత్సం జరిపించుటకు పెద్దలు నిర్ణయించారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**సారకోట, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్:**
బుడితి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు గొల్లంగి మోహన్ రావు తండ్రి చిన్న బాబు ఇటీవల మృతి చెందడంతో గొల్లంగి మోహన్ రావు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే బి రమణమూర్తి ఈ పరామర్శ.

## ప్రారంభమైన "సిక్కోలు సిత్రాలు" సినిమా షూటింగ్

**నరసన్నపేట, ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్:**
త్రిపుర మూవీ ఏంటరటైన్మెంట్ బ్యానర్ పై నిర్మించబడుతున్న నూతన చలనచిత్రం " సిక్కోలు సిత్రాలు "బుడుమూరు నాగరాజు నిర్మాతగా బెండి తారక్ హీరోగా శ్రావణి శెట్టి హీరోయిన్ గా మదిలో మది చిత్రం డైరెక్టర్ ప్రకాష్ పల్ల రెండో చిత్రంగా రూపుదిద్దుకుంటోంది. ప్రధాన పాత్రదారులుగా గణేష్ యాదవ్, శాంతారామ్ రాజ్యలక్ష్మి శ్రీనువాష్ పల్ల,సునీత,సంతు ముంజెటి నటిస్తున్నారు. పూజా కార్యక్రమం బలగ శివాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ నాయకులు ఉమా మహేశ్వర్ జ్యోతి ప్రజ్వలన చేయగా.శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్. టైటిల్ పోస్టర్ లంచ్ చేసి మొదటి షాట్ కి క్లాప్ కొట్టగా, హీరోహిరోయిన్ పై మొదటి డైలాగ్ చిత్రికరించారు.



## తెలుగు రాష్ట్రంలో తెలుగు మీడియం లేకుండా చేశారు

### ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్.వి. రమణ మూర్తి

**శ్రీకాకుళం ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్:**
కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం 2020లో మాతృభాషలకు ప్రాధాన్యం పెంచమని చెబుతుంటే రాష్ట్రంలో మాత్రం పూర్తిగా తెలుగు మీడియం లేకుండా కేవలం ఇంగ్లీషులో బోధన చేస్తూ తెలుగును కనుమరుగు చేయటానికి పాలక వర్గం కంకణం కట్టుకోవడం తమను ఎంతగానో ఆందోళన గురిచేస్తుందని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్. వి.రమణ మూర్తి ప్రభుత్వాన్ని విమర్శించారు. నేడు శ్రీకాకుళం క్రాంతి భవన్ నందు ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ మాట్లాడుతూ మాతృభాషలో బోధన జరిగితేనే పిల్లలు సునాయాసంగా నేర్చుకోగలుగుతారని సృజనాత్మక ఆలోచనలకు దోహదపడుతుందని అందుకే మాతృభాషలోనే బోధన జరగాలని ఈ విధంగా ఇంగ్లీష్ భాషకు దూరంగా మాతృభాషలోనే విద్యను బోధిస్తున్నటు వంటి చైనా, జపాన్ వంటి దేశాలు నూతన ఆవిష్కరణలలో అగ్రగామిగా నిలుస్తున్నారని




కానీ ఇక్కడ బలవంతంగా పరాయి భాషలో ఒకటో తరగతి నుంచి పీజీ వరకు విద్యను అభ్యసించడం వల్ల ఇటు తెలుగు రాక అటు ఇంగ్లీషు రాక చదువులు ఒత్తిడితో పిల్లలు సతమతమవుతున్నారని ఆవేదన చెందారు. గతంలో ఉన్నత పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ రెండు మీడియంలు ఉండేవని కానీ తర్వాత రోజుల్లో రెండు మీడియంలో బోధనకు ఎక్కువమంది ఉపాధ్యాయుల అవసరం అవుతున్నారని తెలుగు మీడియం ను పూర్తిగా రద్దుచేసి ఒక ఇంగ్లీష్ మీడియంను కొనసాగిస్తూన్నారని ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలు వరకు మాత్రమే తెలుగులో రాసుకునే అవకాశం ఇచ్చారని తర్వాత రోజుల్లో ఒక ఇంగ్లీష్ మీడియాన్ని కొనసాగించేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థులు బోధనకు అనువుగా ఉండేలా రెండు రకాల మీడియంలు అందుబాటులో ఉండాలని మీడియం ఐచ్చికంగా ఉండాలని ప్రాథమిక తరగతులలో మాత్రం మాతృభాషలోనే బోధన జరగాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పాఠశాలలలో సమస్యలును ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలతో ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించాలని పెండింగ్ బకాయిల విడుదల, ఐఆర్, పిఆర్ సిలపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.
సమావేశంలో ముఖ్య అతిధిగా మన్యం జిల్లా అధ్యక్షులు పి. పురుషోత్తం,జిల్లా కార్యవర్గ సభ్యులు కె. శ్రీనివాసరావు, పి. వసంతకుమారి, సిహెచ్ జగన్, యన్ లక్ష్మణరావు, వసంత కుమారి, ఎమ్.తేజేశ్వరరావు, జె. రాజేంద్ర ప్రసాద్ పలు మండలాల అధ్యక్షప్రధాన కార్యదర్శిలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ధ్వజస్తం ప్రతిష్ట



**గాజువాక, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్:**
జీవీఎంసీ 76వ వార్డు పరిధి నడుపూరు సంకట మోచన గణపతి ఆలయం నిర్మించి 12 సంవత్సంలో అడుగు పెడుతున్న సందర్బంగా మహా మృత్యుంజయేశ్వర స్వామి విగ్రహం ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం నాడు ఆలయ కమిటీ ప్రతినిధులు మంత్రి రాజశేఖర్ ,మంత్రి శంకర్ నారాయణ,మంత్రి నరసింహామూర్తి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ద్వజ స్తంభం ప్రతిష్ట చేశారు. ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి వేలాదిగా భక్తులు తరలి రావడంతో నడుపూరు గ్రామం ప్రత్యేక జాతరను తలపించింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు మాజీ ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి,చింతలపూడి వెంకటరామయ్య, తిప్పల గురుమూర్తి రెడ్డి, వైఎస్సార్ సీపీ గాజువాక సమన్వయ కర్త తిప్పల దేవన్ రెడ్డి,ఎమిలి జ్వాల పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు,భూపతిరాజు సుజాత,ఉరుకూటి చందు,పల్లా శ్రీనివాసరావు,నాయకులు ఖాతా బాలకృష్ణ,గుడివాడ లతీష్,నీలావు తిరుమలరెడ్డి,కోమటి శ్రీనివాసరావు, తాటికొండ కాశి, ముమ్మ న మురళి, గంట్యాడ గురుమూర్తి, గోందేశి ప్రభాకర్ రెడ్డి,రంభ నారాయణమూర్తి, శిర చిన్నారావు పల్లం అప్పలరాజు,తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారిస్ రథయాత్ర

**మునగపాక ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్**
మండల కేంద్రమైన మునగపాక లో ఓం శాంతి రథయాత్రను ఆదివారం సర్పంచ్ దిమ్మల అప్పారావు రథయాత్రను జండా ఊపి ప్రారంభించారు, ఈ సందర్భంగా సర్పంచ్ అప్పారావు మాట్లాడుతూ ప్రజలు ఆధ్యాత్మిక దైవచింతన



కార్యక్రమాల్లో విధిగా పాల్గొనాలని, బ్రహ్మకుమారిస్ వారి ఆధ్వర్యంలో ఈ ప్రపంచ శాంతి రథయాత్ర మునగపాక గ్రామంలో పర్యటించడం అభినందనీయమని అన్నారు, సీనియర్ బిజెపి నాయకులు బెద్దం సూర్యనారాయణ, బ్రహ్మకుమారీస్ శ్యామల అక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో..మహిళా ఆర్డీవోపై..

# ప్రభుత్వ కార్యాలయంలోనే దౌర్జన్యం

### పబ్లిక్ గ్రీవెన్స్‌లో పత్రాలు విసిరేసిన వ్యక్తిపై కేసు.. స్టేట్ మెంట్ రికార్డ్ చేస్తున్న పెందుర్తి పోలీసులు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ :**
సాక్ష్యాత్తు ఓ సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ పైనే..అదీ కూడా ప్రభుత్వ కార్యాలయ0లోనే ఓ వ్యక్తి దౌర్జన్యానికి దిగాడు. ఓ భూమి విషయంలో తన సమస్యను పరిష్కరి0చాలంటూ వచ్చిన వ్యక్తి అక్కడ జరుగుతున్న పబ్లిక్ గ్రీవెన్స్ లో (పీజీఆర్ఎస్) తహసీల్దార్, సర్వేయర్ అంతా చూస్తుండగానే ఊగిపోయాడు. ప్రభుత్వ అధికారులన్న విషయం కూడా ఆలోచించకుండా సదరు మహిళా ఆర్డీవో పట్ల కోపోద్రిక్తుడై ఆయన చేతిలో ఉన్న పత్రాల్ని విసిరేసి పోయిన సంఘటన పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. బాధిత ఆర్ డి ఓ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. గత 27న పెందుర్తి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమానికి విశాఖ ఆర్డీవో పి.శ్రీలేఖ హాజరై బాధితుల నుంచి ఫిర్యాదులు సీకరిస్తున్నారు. అదే సమయంలో మురళీనగర్ కు చెందిన డీవీ మహేష్ అనే వ్యక్తి గ్రీవెన్స్ కు హాజరై వేపగుంటలో ఉన్న ఓ భూమికి సంబంధించి సమస్య పరిష్కరించాలని ఆర్డీవోను కోరారు. అప్పటికే ఆ విషయం కోర్టు పరిధిలో ఉండడంతో అధికారులు అదే విషయాన్ని మహేష్ దృషికి తీసుకువెళ్లారు. అంతే ఆయనలో కోపం తన్నుకొచ్చింది. అధికారులు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది వారిస్తున్నా అక్కడున్న వారందరిపైనా చిందులేశాడు. ప్రభుత్వ సబ్బంది అని కూడా చూడకుండా దుర్భాషలాడాడు. మహిళా ఆర్డీవో మరియు సబ్ డివిజనల్ మెజిస్టేట్ అన్న విచక్షణా జ్ఞాన0 మరిచి ప్రవర్తించాడు. తన చేతిలో ఉన్న పత్రాల్ని వాళ్ళ ముఖంపైకి మహేష్ విసిరేశాడు. తిట్ల దండకం అందుకున్నాడు. దుర్భాషలాడి దౌర్జన్యానికి పాల్పడ్డాడు . అంతే కాకుండా తనకు అన్యాయం జరిగిందంటూ ఎవరి అనుమతీ లేకుండానే తహసీల్దార్ ఆవరణలో మాట్లాడాడు. దీంతో ఆర్డీవో



పి.శ్రీలేఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెందుర్తి పోలీసులు గత నెల 30న కేసు నమోదు చేశారు. బీఎన్ఎస్ యాక్టు ప్రకారం డీవీ మహేష్ పై 132, 351(2), 79 అనే సెక్షన్లు నమోదు చేశామని పెందుర్తి సీఐ తెలిపారు.

**మహేష్ పై గతంలో అనేక కేసులు...**
మహిళా ఆర్డీవోపై దౌర్జన్యం చేసిన డీవీ మహేష్ పై ఇప్పటికే అనేక కేసులు నమోదై ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. షిప్ యార్డ్ ఉద్యోగులు కష్టార్జితంతో కొనుగోలు చేసిన భూముల్లో మహేష్ తప్పుడు పత్రాలతో ఆక్రమణలకు పాల్పడ్డాడంటూ ఇప్పటికే అభియోగాలున్నాయి. ఓ హత్యాయత్నం కేసు సహా, భూ ఆక్రమణలతో పాటు అనేక క్రిమినల్ కేసులున్న ఆయనపై రౌడీ షీట్ తెరవాల్సిందేనని మహేష్ బారిన పడ్డ బాధితులు డిమాండ్ చేస్తున్నారు. మహేష్ కొంతమంది రౌడీ షీటర్లును వెంటబెట్టుకుని, తానో న్యాయవాదిని అని చెప్పుకొంటూ ధనబలంతో అనేక మందిని ఇబ్బదులకు గురి చేస్తుంటాడని తెల్సింది. నకిలీ పత్రాలు సృష్టించి కొన్ని భూముల్లో పాగా వేసి, కోర్టు విచారణ పేరిట వృద్ధులతో పాటు అనేక మందిని మహేష్ పలు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని సమాచారం. భూ కబ్జా కేసుల్లో కూడా మహేష్ నిందితుడిగా పోలీస్ రికార్డులకెక్కాడని గుర్తు చేస్తున్నారు. ఎప్పుడు ఎక్కడ మహేష్ తమ భూముల్ని ఆక్రమించి, పాగా వేసేస్తాడోనని అప్రాంత ప్రజలు భయబ్రా0తులకు గురవుతున్నారు. డీవీ మహేష్ ఆగడాలపై విశాఖ పోలీస్ కమిషనర్ దృష్టి సారించి, ఇలాంటి కరడుగట్టిన వారిని చట్టప్రకారం ఈ నగరం నుంచి తరిమేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# రథసప్తమి ఏర్పాట్లు మహా అద్భుతం..





నరసన్నపేట ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్:
జిల్లా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని అరసవల్లి రథసప్తమి ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించడంతో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న వేడుకలు అంగరంగ వైభవంగా ఉన్నాయని, రథసప్తమి ఏర్పాట్లు ప్రభుత్వం అద్భుతంగా చేసిందని టిడిపి పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి గొద్దు చిట్టి బాబు అన్నారు. ఆదివారం సాయంత్రం అరసవల్లి పరిసర ప్రాంతాలను సందర్శించిన నరసన్నపేట టిడిపి నాయకులు రథసప్తమి వేడుకల ఏర్పాట్లు నిర్వహణ అద్భుతంగా ఉందని అభివర్ణించారు. జిల్లాలో ఉన్న కళారూపాలను, రాష్ట్రవ్యాప్తంగా ప్రసిద్ధి పొందిన ఆలయాల నమూనాలను, జిల్లాలోని పర్యాటక కేంద్రాలు, పుణ్యక్షేత్రాల నమూనాలను ప్రదర్శించడం అద్భుతంగా ఉందని, గతంలో తానెప్పుడూ ఆలయ స్వరూపాన్ని పూర్తిగా చూడలేదని ఇప్పుడు ఇంద్రపుష్కరిణి నుంచి చూస్తే ఆలయం పూర్తిగా కన్పిస్తోందని వివరించారు. భక్తులు రెండు రోజుల పాటు ఆనందంగా మెలిగి రథసప్తమి రోజు స్వామి వారిని ప్రశాంతంగా దర్శించుకోవాలని ప్రభుత్వ ఉద్దేశమని, వీఐపీల కంటే పది నిమిషాల ముందు సామాన్య భక్తులు స్వామి వారిని దర్శించుకోవాలనిదే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.గతంలో ఆలయానికి ఐదు కిలోమీటర్లు ముందే జనాలను నిలిపి వేసి నడిచే పరిస్థితి ఉండేదని, కానీ నేడు ఆలయం నలుమూలలా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యాలను ఏర్పాటుచేశారు. ఆదివారం ఉదయం చరిత్రలో నిలిచిపోయేలా సూర్యనమస్కారాలు ఐదు వేల మందితో నిర్వహించామని వివరించారు. దారి పొడవునా ఏర్పాటు చేసే సూర్య నమస్కార ప్రతిరూపాలు, విద్యుత్ వెలుగులు ఆకర్షవంతంగా ఉన్నాయని చిట్టిబాబు అన్నారు.

# సచివాలయ మహిళా పోలీస్ శిరీష ఔదార్యం



మునగపాక ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్
కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో భాగంగా అనకాపల్లి మండలం కొత్తూరు పంచాయతీ సచివాలయంలో మహిళా పోలీస్ శిరీష మల్ల అప్పారావు అమ్మకు తన సొంత ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేసింది, అనకాపల్లి శారద నగర్ తన చిన్న కుమారుడు మల్ల భాస్కరరావు ఇంటి వద్ద నివాసం ఉండేది, అయితే అనారోగ్య సమస్య వలన తన సొంత గ్రామమైన పెద్ద కుమారుడైన మల్ల ఆది బాబు ఇంటిదగ్గర మంచంపై ఉండి వైద్య చికిత్స పొందుతున్నది, అయితే మహిళా పోలీస్ శిరీష మంచం పై ఉన్న అప్పారావు అమ్మకు పెన్షన్ పంపిణీ చేసింది, మహిళా పోలీస్ అయినా శిరీష సేవలు అభినందినీయమని స్థానిక ప్రజాప్రతినిధులు, సహచర సిబ్బంది అభినందించారు.

# నర్సీపట్నంలో నేటి దినపత్రిక సూర్య డైరీలను ఆవిష్కరించిన ప్రముఖ వ్యాపారవేత్త జి.వి.బంగార్రాజు



నర్సీపట్నం ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్: ప్రముఖ నేటి దినపత్రిక సూర్య డైరీలను నర్సీపట్నం రాయల్ రిసార్ట్స్ లో ప్రముఖ వ్యాపారవేత్త. విద్యావేత్త. రాయల్ రిసార్ట్స్ అధినేత జీవి బంగార్రాజు చేతుల మీదగా డైరీలను ఆవిష్కరించారు. డైరీలను బాగా ముద్రించారని ప్రశంసించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పత్రికల నడపడం చాలా కష్టతరంగా ఉందని పత్రికల్లో వార్తలు బాగా వస్తున్నాయని ఆయన అన్నారు. పత్రిక నడవడానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. డైరీల ఆవిష్కరణలో ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు. డివిజన్ రిపోర్టర్ ఎల్లాజీ పాల్గొన్నారు.

# చేసిన సేవలే గుర్తింపును ఇస్తాయి

## - ఎలక్ట్ గవర్నర్ ఎ.తిరుపతిరావు

విజయనగరం టౌన్ ,ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ :
శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ నడకమైదానంలో క్లబ్ సభ్యులు,జిల్లా పౌర సరఫరాల శాఖ ఉద్యోగి కొడుకుల రమేష్ కు గణతంత్ర



దినోత్సవం నాడు జిల్లా కాలెక్టర్ చే ఉత్తమ విధినిర్వహణ సేవలకు అందుకున్న గౌరవానికి గాను క్లబ్ సభ్యులంతా అభినందిస్తూ ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా క్లబ్ గౌరవ సలహాదారులు, ఎలక్ట్ గవర్నర్ ఎ. తిరుపతి రావు మాట్లాడుతూ.. చేసిన నిస్వార్థ సేవలకు గుర్తింపు లభిస్తుందని, పురస్కస్కారాలు, ప్రశంసలు మరింత భాద్యతను పెంచుతాయని, కొడుకుల రమేష్ ను విధినిర్వహణలో నిబద్ధత తో చేసిన విశిష్ట సేవలను క్లబ్ సభ్యులంతా కొనియాడారు. క్లబ్ అధ్యక్షులు తాడ్డి ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో క్లబ్ గౌరవ పెద్దలు పిన్నింటి సూర్యనారాయణ, గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎ. ఎస్. ప్రకాశరావు,క్లబ్ కార్యదర్శి ఐ.వి.ప్రసాదరావు, కోశాధికారి ఆర్. సి. హెచ్. అప్పలనాయుడు తదితర సభ్యులు భారీగా పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ ముత్యాలమ్మ దేవాలయం ప్రారంభోత్సవం

## భక్తి, సాంస్కృతిక మహోత్సవం

పార్వతీపురం, ఫిబ్రవరి 02, మేజర్ న్యూస్ :
పార్వతీపురం మన్యం జిల్లా, మక్కడ మండలం, కవిరిపల్లి గ్రామంలో వైభవంగా నిర్మించబడిన శ్రీ శ్రీ ముత్యాలమ్మ దేవాలయం అర్చక వేద మంత్రాలతో, భక్తి మంగళంతో, అధికార ప్రముఖుల సమక్షంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ పవిత్ర కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి ముఖ్య అతిథిగా విచ్చేసి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గుమ్మిడి సంధ్యారాణి తమ తండ్రి జన్ని ముత్యాలు జ్ఞాపకార్థం ఈ శ్రీ శ్రీ ముత్యాలమ్మ ఆలయాన్ని వారి స్వగ్రామమైన కవిరిపల్లిలో నిర్మించారు. ఇది కుటుంబ సాంప్రదాయాలకు, భక్తి శ్రద్ధలకు ముద్ర వేసే విశిష్ట కృషిగా నిలిచింది.అన్నదానం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.మంత్రివర్యులు శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి తండ్రి జన్ని ముత్యాలు ఆశయాన్ని నిలబెట్టేందుకు ఈ ఆలయాన్ని నిర్మించామని, ఈ దేవాలయం భక్తులకు ఆధ్యాత్మిక శాంతిని అందించేందుకు తోడ్పడుతుందని గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. గ్రామాభివృద్ధిలో భాగంగా ఇంకా అనేక కార్యక్రమాలను చేపడతామని హామీ ఇచ్చారు.



# ఉన్నత విద్యతో యువతకు అపార ఉపాధి అవకాశాలు

**స్వశక్తితో ముందుకు సాగితే అన్ని విజయాలే... ఎయిమ్స్ సాఫ్ట్ వేర్ ప్రారంభించిన ఎమ్మెల్యే.. వంశీకృష్ణ శ్రీనివాస్, శివ శంకర్**



అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్:
ఉన్నత విద్యతో యువతకు అపార మైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని ఐతే ప్రతీ ఒక్కరు సొంతంగా ఎదిగేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆకాంక్ష వ్యక్తము చేసారు.. ఇక్కడ విశాఖ రైల్వే స్టేషన్ కు కూత వేటు దూరంలో దొండపర్తి జంక్షన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎయిమ్స్ సాఫ్ట్ వేర్ టెక్నాలజీ సంస్థను ఆదివారం ఏపీ ఎం ఎస్ ఎం ఈ చైర్మన్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ తో కలిసి వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో వీరు మాట్లాడుతూ ఈ సంస్థ గాజువాకలో ఇప్పటికే ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడ సుమారు 500 మంది వరకు అనేక కోర్స్ లలో శిక్షణ పొంది అనేక మంది ఉపాధి పొందుతున్నట్లు చెప్పారు. తాజాగా రైల్వే స్టేషన్...ఆర్టిసి కాంప్లెక్స్ మధ్య దొండ పర్తి ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈ నూతన సంస్థ వల్ల ఉత్తరాంధ్రకు చెందిన అనేకమంది యువత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో పాటు వారు కోరుకున్న మిగతా కోర్సుల్లో కూడా శిక్షణ పొందవచ్చునన్నారు. యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు రాష్ట్రము లో కూటమి ప్రభుత్వం అన్ని విధాలా సంపూర్ణ సహకారం అందిస్తుంది అన్నారు. సింగిల్ విండో అనుమతులు ఇచ్చి ఆ పైన రాయితీలు ఇచ్చి కూడా ప్రోత్సహిస్తుందన్నారు. ఉన్నత విద్యతోనే అపారమైన ఉపాధి అవకాశాలని,కాబట్టి ప్రతి ఒక్కరు కూడా వీలైనంతవరకు వారు కోరుకున్న రంగాల్లో ఎదిగేందుకు అవసరమైన శిక్షణ పొందాల్సిందేనన్నారు. గౌరవ అతిథిగా హాజరైన జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ యువత కు చదువుకోవాలనే తపన ఉంటే అందుకు విశాఖలో ఎన్నో అవకాశాలు ఉన్నట్లు చెప్పారు. అలాగే యువత కూడా సొంతం గా ఆర్థికంగా ఎదిగేందుకు. ప్రయత్నం చేయాలని, అప్పుడే వారు కన్న కలలు సాకారం అవుతాయన్నారు. సంస్థ ఎండి ఎస్.శేషగిరి డైరెక్టర్ మహాలక్ష్మిలు మాట్లాడుతూ తమ సంస్థ ల్లో నిపుణులతో ఆయా కోర్స్ లకు సంబందించిన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అన్నారు.. ఎఐ తో పాటు వివిధ కోర్స్ లలో శిక్షణ పొందవచ్చునన్నారు.. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ కార్పొరేటర్ బీశెట్టి వసంత కళ్యాణి, సీనియర్ నేత నారా నాగేశ్వరరావు జనసేన పార్టీ నాయకులు చంటి,నరేంద్ర,పీలా రామకృష్ణ,నవీన్ గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్‌లో కోట్లు కొల్లగొట్టిన రికవరీలు ఉండవ్ చర్యలు ఉండవ్!



**అక్రమార్కులకు "సహకారం" ఆ శాఖ అధికారులే**

**కమిషనర్ కు ఫిర్యాదు ప్రజా సంకల్ప వేదిక (ఆర్టిఐ) రాష్ట్ర అధ్యక్షుడు జక్కు నరసింహమూర్తి**

నర్సీపట్నం ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్:
రైతులకు అండగా నిలవాల్సిన పిఏసిఎస్ లు రైతులను సంస్థను మోసం చేసి సీఈవోలు అడ్డగోలుగా దోపిడీ చేస్తూ సంస్థకు నష్టాలు తీసుకొస్తున్నారు. ఎవరు అడిగే వారు లేరన్నట్టు వారికి నచ్చినట్లుగా ప్రభుత్వ సొమ్మును అడ్డగోలుగా దోపిడీ చేస్తూ దర్జాగా తిరుగుతున్నారు. ఇటీవల కాలంలో నర్సీపట్నం డిసిసిబి పరిధిలో గల చెట్టుపల్లి జానకిరాంపురం. చోద్యం. చీడి గుమ్మల పిఎసిఎస్ లో భారీ అక్రమాలు జరిగినట్లు రుజువైంది దీనిపై అధికారులు చర్యలకు ఉపక్రమించారు . అయినప్పటికీ వారు భయపడకుండా కోర్టులకు రాజకీయ నాయకులు అండదండలు పొందుతూ రికవరీ జోలికి పోకుండా జాగు చేస్తున్నారు. అనకాపల్లి జిల్లాలో సహకార శాఖ ఆధీనంలో గల పిఏసిఎస్ లో కార్యదర్శులు కోట్లు కొల్లగొట్టి అక్రమాలకు పాల్పడినట్లు నిర్ధారణ జరిగినా రికవరీలు గాని చర్యలు లేవని సంబంధిత శాఖ అధికారులు సహకారం అందిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయని వీటన్నింటిపై సహకార శాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని ప్రజా సంకల్ప వేదిక (ఆర్టిఐ) రాష్ట్ర అధ్యక్షులు జక్కు నరసింహమూర్తి అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లా లో 98 పిఏసిఎస్ లు ఉన్నాయని వాటిలో కొన్ని చోట్ల అక్రమాలు జరిగినట్లు ఫిర్యాదులు రావడంతో జీవో నెంబర్ 51, 52 ల ద్వారా విచారణలు జరిపారని వాటిని బహిరంగపరచాలని డిమాండ్ చేశారు రోలుగుంట మండలంలో జానకిరామపురం పిఏసిఎస్ లో సుమారు 40 లక్షల నిర్ధారించారని నర్సీపట్నం మండలంలో చెట్టు పల్లి పీఏసీఎస్ 95 లక్షలు నిర్ధారించి ఆక్స్ న్ నోటీసులు జారీ చేశారని అయినా చర్యలు ఎక్కడ అని ప్రశ్నించారు. దీంతో గుంటూరులో గల రాష్ట్ర సహకార కమిషనర్ కు పూర్తి నివేదికతో ఫిర్యాదు చేయడం జరుగుతుందని ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులు జక్కు నరసింహమూర్తి ఈ సందర్భంగా తెలియజేశారు.

# రాష్టానికి అన్యాయం చేసిన కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సిపిఎం నిరసన




విజయనగరం టౌన్, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ :
ఆంధ్ర రాష్టానికి, ఉత్తరాంధ్రకు తీవ్ర అన్యాయం చేసిన కేంద్ర బడ్జెట్ ను ప్రజలు వ్యతిరేకించాలని సిపిఎం నేతలు పిలుపునిచ్చారు. కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఆర్ టి సి కాంప్లెక్స్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఏ.జగన్మోహన రావు, పి.రమణమ్మ లు మాట్లాడుతూ తెలుగు మహిళ కేంద్ర ఆర్థిక మంత్రిగా ఉన్న నిర్మలా సీతారామన్ మన రాష్టానికి బడ్జెట్ కేటాయింపులు లో తీవ్ర అన్యాయం చేసిందన్నారు. విశాఖ ఉక్కు కు గత బడ్జెట్ కంటే నిధులు తగ్గించందన్నారు. మన జిల్లాలో ఏర్పాటు చేసిన గిరిజన యూనివర్సిటీ కి నిధులు కేటాయింపు చేయకపోవడం అన్యాయమన్నారు. పోలవరం నిర్వాసితులకు నిధులు కేటాయించలేదన్నారు. నిత్యావసర వస్తువులు ధరలు తగ్గించే విధంగా బడ్జెట్ లో లేదన్నారు. ఉపాధి హామీ పథకానికి గత బడ్జెట్ కంటే కేటాయింపులు తగ్గించి ఉపాధి కూలీలకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. రైల్వే జోన్,విభజన చట్టంలోని అంశాల గురుంచి కనీస ప్రస్తావన లేకపోవడం దారుణమన్నారు. భీమా రంగంలో 100 శాతం ఎఫ్ డి ఐ నీ అనుమతుంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎస్సీ,ఎస్టీ మహిళలకు,బాలల రక్షణకు నిధులు భారీగా తగ్గించడం అన్యాయమన్నారు. పేదలకు,సామాన్యులకు భారాలు పెంచే బడ్జెట్ ,ఒక్క శాతం ఉన్న కార్పొరేటర్లు 15 శాతం రాయితీ కల్పించి కార్పొరేట్లు కోసం మేము ఉన్నామని మరో మోడీ ప్రభుత్వం ఈ బడ్జెట్ ద్వారా నిరూపించుకుందన్నారు. అన్ని విధాలా ప్రజలకు,రాష్టానికి తీవ్ర అన్యాయం చేసే బడ్జెట్ను ప్రజలు వ్యతిరేకించాలని కోరారు.అదే విధంగా కూటమి ప్రభుత్వం లో ఉన్న చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు రాష్టానికి కేటాయింపులపై కేంద్రాన్ని ప్రశ్నించాలని డిమాండ్ చేశారు.నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.రమణ, వి.లక్ష్మి, రామచంద్రరావు, రాము పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బంగారు ఆభరణాలు నగదు చోరీ

బాడంగి, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్:
మండలంలోని రామచంద్రపురం గ్రామంలో సుమారుగా 30 గ్రాములు బంగారు ఆభరణాలు 12 వేల రూపాయలు నగదు చోరీ జరిగినట్లు ఎస్సై జె తారకేశ్వరరావు ఆదివారం విలేకరులకు తెలిపారు ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి రామచంద్రపురం గ్రామానికి చెందిన చప్ప కృష్ణమూర్తి సుమారుగా ఉదయం 10 గంటలకు ఇంటికి తాళం వేసి తాళం చెవును ఇంటి బయట ఉన్న సంచిలో పెట్టి చర్చికి వెళ్లారు సుమారుగా మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో చర్చి నుండి ఇంటికి తిరిగివచ్చి చూసేసరికి ఇంటిలో బీరువా లో ఉన్న 12 వేల రూపాయల నగదు, సుమారుగా 30 గ్రాములు బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో చోరీకి గురైనట్లు గమనించిన ఇంటి యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయగా వెంటనే ఎస్సై ఆ ఇంటిని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# జిల్లా కబడ్డీ విజేత గొల్ల మాకన్నపల్లి

పలాస,ఫిబ్రవరి 02,మేజర్ న్యూస్:
పలాస మండలం గొల్ల మాకన్నపల్లి గ్రామంలో అభయ ఆంజనేయ ఐదవ వార్షికోత్సవం సందర్భంగా కాశీబుగ్గ బిగ్ సి సెల్ ఫోన్ షాపు,గ్రామ సంఘం,గ్రామ కమిటి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక ఆహ్వానిత జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో గొల్ల మాకన్నపల్లి బృందం విజేతగా నిలిచింది.ఈ సందర్భంగా అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ కుత్తుం లక్ష్మణ్ కుమార్,వైసీపీ యువజన నాయకులు మామిడి నరసింహమూర్తి,మాకన్నపల్లి సర్పంచ్ సైని దేసయ్య,విశ్రాంత ఆర్మీ ఉద్యోగి,మాకన్నపల్లి సచివాలయం రెవెన్యూ సర్వేర్ కొల్లి ఫాల్గుణ మాట్లాడుతూ క్రీడా కారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు.కబడ్డీ పోటీలు నిర్వహించడం ద్వారా గ్రామాల మధ్య, క్రీడాకారుల మధ్య సంబంధాలు మెరుగు పడతాయన్నారు.పోటీల్లో పాల్గొనడం ద్వారా క్రీడాకారుల ప్రతిభ బయట పడుతుందన్నారు.అనంతరం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా నుంచి 13 బృందాలు పాల్గొనగా ప్రథమ స్థానంలో గొల్ల మాకన్నపల్లి నిలవగా రెండో స్థానంలో శ్రీకాకుళం,మూడో స్థానంలో పలాస మండలం మామిడిపల్లి,మందస మండలం బహడపల్లి విజేతలుగా నిలిచాయి.విజేతగా నిలిచిన గొల్ల మాకన్నపల్లికు రూ. 12 వేలు నగదు షీల్డ్, శ్రీకాకుళం జుట్టుకు రూ. 10 వేలు నగదు షీల్డ్, మూడో స్థానంలో పలాస మండలం మామిడిపల్లికు రూ. 5 వేలు నగదు షీల్డ్,మందస మండలం బాహడపల్లి జుట్టుకు రూ. 5 వేలు నగదు షీల్డ్ ను కుత్తుం లక్ష్మణ్ కుమార్,మామిడి నరసింహమూర్తి,కొల్లి ఫాల్గుణ,సైని దేసయ్య విజేతలకు అందజేశారు.కార్యక్రమంలో గ్రామ యువజన సంఘం సభ్యులు,గ్రామ కుల సంఘం సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవికి పూజలు



మునగపాక, ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్
మండలంలో పాటిపల్లి ఏపీ మోడల్ హైస్కూల్ నందు సేవ వికాస సంస్థ వారి ఆధ్వర్యంలో వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవి విగ్రహం న కు పూజా కార్యక్రమం నిర్వహించారు పా టిపల్లి సర్పంచ్ ఆడారి కృష్ణవేణి త్రిమూర్తులు, కాకరాపల్లి సర్పంచ్ కొల్లి ముసలి నాయుడు, హై స్కూల్ చైర్మన్ బీసెట్టి జోగి నాయుడు, టి సరస పల్లె వికాస సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతి

ఆనందపురం ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్:
ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో శొంఠ్యం వద్ద జాతీయ రహదారి పై ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు వివరాల్లోకి వెళితే అనకాపల్లి గాంధీ నగరం కు చెందిన బయ్యవరపు నూతన్ కుమార్( 23 )మధురవాడలో ఉన్న లివింగ్ స్టాండ్ షోరూం డెలివరీ బాయ్ గా పనిచేస్తున్నాడు ఈ నేపథ్యంలో అనకాపల్లి నుండి మధురవాడ వస్తుండగా ఆనందపురం మండలం శొంఠ్యం వద్ద వచ్చేసరికి పొగ మంచు ఎక్కువగా ఉండటంతో ఆగి ఉన్న లారీని ఢీకొని నూతన కుమార్ సంఘటన స్థానంలోనే మృతి చెందాడు విషయం తెలుసుకున్న ఆనందపురం పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు ఈ కేసును ఆనందపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

